RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV




ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,194 | పేజీలు -12 | ఆదివారం - 09 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

★ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

★వరి సాగులో అప్రమత్తంగా ఉండాలి: మంత్రి ఉత్తమ్

★సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

★భూసేకరణ, R&R కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.

★నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు.

★పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

★మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు.

★2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

## సాగునీటి ప్రాజెక్టులకు

# రూ.5 వేల కోట్ల నిధులు

**జిల్లా నీటిపారుదల సలహా మండళ్ల పునరుద్ధరణ**



సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, **R&R** కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. మిగతా 2లో

## అభివృద్ధి చేయగానే ప్రజలు ఓట్లు వేయరు.. నా అనుభవంతో చెబుతున్నా



●అభివృద్ధికి, ఓట్లకు సంబంధం లేదని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్య

●తన నియోజకవర్గంలోని ఓ గ్రామంలో జరిగిన అనుభవాన్ని పంచుకున్న వైనం

●కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసినా.. ఎన్నికల్లో మెజారిటీ భారీగా తగ్గిపోయిందని వెల్లడి

ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.. అభివృద్ధి చేస్తే ప్రజలు గెలిపిస్తారా? వారి సమస్యలు తీరిస్తే ఓట్లు వేస్తారా? అనే అంశంపై తన రాజకీయ అనుభవాన్ని రంగరించి ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. అభివృద్ధి చేసినంత మాత్రాన ఎన్నికల్లో గెలుస్తామనుకోవడం పొరపాటని, ఓట్లు మానవ సంబంధాలపై ఆధారపడి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఎదురైన ఒక సంఘటనను మిగతా 2లో

## 'తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం..'



❄తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తామని పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు.

❄ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని, ఒంటరిగానే తెలంగాణలో పోటీకి దిగుతామన్నారు.

❄రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ' తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నాం.

ఢిల్లీ: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తామని పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని, మిగతా 2లో

## వెల్లంపల్లిని వైసీపీ నేతలే పుచ్చిపోయిన వంకాయలతో కొడతారు



⌘విజయవాడ పశ్చిమ టీడీపీ ఇన్‌ఛార్జిగా ప్రమాణ స్వీకారం చేసిన బుద్దా వెంకన్న

⌘వెల్లంపల్లిని ఊసరవెల్లి అన్న వెంకన్న

⌘శత్రువుపైకి వెళ్లేందుకు పది అడుగులు ముందే ఉంటానని హెచ్చరిక

వైసీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌పై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బుద్దా నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఇదే సమయంలో ఆయన జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ... వెల్లంపల్లి రాజకీయ నాయకుడు కాదని, పైరవీలు చేసుకునే పైరవీల నాయకుడని తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గాన్ని గతంలో తీవ్రంగా చిన్నాభిన్నం చేశారని, రాజకీయ ఊసరవెల్లి అయిన మిగతా 2లో

## చంద్రబాబు సర్కార్ నిర్ణయం

# మహిళలు, చిన్నారులకు చీకటి రోజు

**రాజకీయ ఈర్ష్యతో 'దిశ' రద్దు దురదృష్టకరం**

●మహిళల భద్రతకు అత్యంత రక్షణగా నిలిచిన వ్యవస్థ

●మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారం

●ఫోన్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కినా, ఫోన్‌ను ఐదు సార్లు షేక్ చేసినా పోలీసులకు సమాచారం



మహిళల భద్రతలో దేశానికే దిశా నిర్దేశం చేసిన 'దిశ'ను ఉపసంహరించుకుంటూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. చంద్రబాబు మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీవే క్షుద్ర రాజకీయాలు!



**జలాల్లో కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు**

**జిఆర్ఎంబి సమావేశం ఎజెండాను ఒప్పుకున్నారా? ఈ సమావేశానికి హాజరవుతారా? హాజరైతే తెలంగాణ ప్రజల తరఫున ఏం చెప్తారు? ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**

జిఆర్ఎంబీ సమావేశం ఎజెండాను ఒప్పుకున్నారా? ఈ సమావేశానికి హాజరవుతారా? హాజరైతే తెలంగాణ ప్రజల తరఫున ఏం చెప్తారు? మిగతా 2లో

# చర్చలకు సిద్ధం.. కానీ లొంగిపోయే ప్రసక్తే లేదు

●ఆంక్షలతో తమను లొంగదీసుకోలేరన్న ఇరాన్ అధ్యక్షుడు

●అంతర్జాతీయ సమస్యలపై చర్చలకు ఎప్పుడూ సిద్ధమేనని స్పష్టీకరణ

●అణు కార్యక్రమం పేరుతో ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహం

●ఆసియా దేశాలతో బంధం బలోపేతంపై దృష్టి పెట్టామన్న పెజెష్కియాన్



అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధిస్తున్న ఆర్థిక, దౌత్యపరమైన ఆంక్షలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత చర్చలకు తాము ఎల్లప్పుడూ సిద్ధమే అయినా, బలవంతపు ఆంక్షలు, బెదిరింపులతో తమను లొంగదీసుకోవచ్చని భావిస్తే అది అపోహే అవుతుందని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలతో పరస్పర గౌరవంతో కూడిన మిగతా 2లో

## కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు



❖రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు.

❖ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు.

❖గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. మిగతా 2లో



## డీఎస్సీపై సీబీఐ విచారణ చేపట్టే వరకు నిరసనలు ఆగవు'

▶▶ఏపీ డీఎస్సీలో అవకతవకలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి ఆర్కే రోజా.

▶▶చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదన్నారు.

ఏపీ డీఎస్సీలో అవకతవకలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి ఆర్కే రోజా. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. మిగతా 2లో



RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## చర్చలకు సిద్ధం.. కానీ లొంగిపోయే ప్రసక్తే లేదు

సంబంధాలనే కోరుకుంటున్నామని, అయితే తమ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు.టెహ్రాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "ఇరాన్ ఏ దేశంతోనూ యుద్ధాన్ని గానీ, ఉద్రిక్తతలను గానీ కోరుకోవడం లేదు. ప్రాంతీయ, అంతర్జాతీయ వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధం" అని తెలిపారు. అయితే, చర్చల పేరుతో ఏకపక్ష నిబంధనలు రుద్దాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. "ఆంక్షలు, బెదిరింపుల ద్వారా ఇరాన్‌ను లొంగదీసుకోవచ్చని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమే అవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని విస్తరిస్తోందన్న ఆరోపణలతో అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) గత కొన్నేళ్లుగా ఆ దేశంపై కఠిన ఆర్థిక ఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. ఈ క్రమంలో, దేశ ప్రయోజనాల విషయంలో కఠినంగా ఉంటామని పెజెష్కియాన్ అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం ఇచ్చారు.బాహ్య ఒత్తిడిని తట్టుకునేందుకు స్వయం సమృద్ధి సాధించడం, చైనా, రష్యా వంటి ఆసియా దేశాలతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తున్నామని అధ్యక్షుడు పెజెష్కియాన్ తెలిపారు. పాశ్చాత్య దేశాలతో ఆంక్షల నుంచి ఉపశమనం కావాలంటే అది సమానత్వ ప్రాతిపదికన జరిగే చర్చల ద్వారానే సాధ్యమవుతుందని ఆయన పునరుద్ఘాటించారు

## అభివృద్ధి చేయగానే ప్రజలు ఓట్లు వేయరు..

## నా అనుభవంతో చెబుతున్నా

ఉదాహరణగా చూపుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తన సొంత నియోజకవర్గమైన పీలేరులోని 'మంచాలమంద' అనే మారుమూల గ్రామం గురించి కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. "ఆ గ్రామానికి 9 కిలోమీటర్ల వరకు సరైన రోడ్డు ఉండేది కాదు. 1989లో ఎమ్మెల్యే అయినా, 2002 వరకు నేను ఆ ఊరికి వెళ్లలేకపోయాను. దాదాపు 800-900 ఓట్లున్న ఆ గ్రామానికి కాలినడకన వెళ్లాల్సి వచ్చేది. అక్కడ ప్రజలకు సరైన ఇళ్లు, సాగునీటి వసతులు కూడా లేవు" అని నాటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు.2004లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆయన తెలిపారు. "ఆ ఒక్క గ్రామానికే 500 ఇళ్లు మంజూరు చేశాం. 4 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా రెండు చెక్‌డ్యామ్‌లు నిర్మించాం. కోటి రూపాయల ఖర్చుతో 9 కిలోమీటర్ల రోడ్డు వేశాం. దీంతో గ్రామానికి బస్సు సౌకర్యం కూడా వచ్చింది. అంతేకాకుండా, ఎంపీపీ పదవిని కూడా ఆ గ్రామస్థులకే ఇచ్చాం" అని తాను చేసిన అభివృద్ధి పనులను వివరించారు.అయితే, ఎన్నికల ఫలితాలు మాత్రం ఆశ్చర్యపరిచాయని ఆయన అన్నారు. "ఇంత అభివృద్ధి చేయకముందు జరిగిన ఎన్నికల్లో ఆ గ్రామంలో మాకు 300 ఓట్ల మెజారిటీ వచ్చింది. కానీ, ఇన్ని పనులు చేశాక జరిగిన ఎన్నికల్లో కేవలం 30 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చింది" అని కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిపై తాము విశ్లేషణ చేసుకోగా అసలు కారణం తెలిసిందన్నారు. "మాతో ఉంటూ ఆ గ్రామానికి చెందిన కొందరు స్థానిక నేతలు ఆర్థికంగా ఎదిగారు. వారిపై మిగిలిన గ్రామస్థుల్లో అసూయ పెరిగింది. మాకు ఓటు వేస్తే ఆ నేతలకు పేరు వస్తుందని భావించిన ప్రజలు, వారిని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో నాకు వ్యతిరేకంగా ఓటు వేశారు" అని అసలు విషయం చెప్పారు.రాజకీయాల్లో గెలుపునకు ఫార్ములా ఏమీ ఉండదని, ఇది చేస్తే గెలుస్తాం, అది చేస్తే ఓడిపోతాం అని చెప్పలేమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతిమంగా భగవంతుడి అనుగ్రహం ఉండాలని, రాజకీయాల్లో ఆ భగవంతుడు ఓటరు మహాశయులేనని వ్యాఖ్యానించారు. ఓటర్లు తలచుకుంటేనే గెలుస్తామని, లేదంటే ఓడిపోతామని తన రాజకీయ అనుభవ సారాంశాన్ని ఆయన పంచుకున్నారు.

## 'తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం..'

ఒంటరిగానే తెలంగాణలో పోటీకి దిగుతామన్నారు.ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో తెలంగాణ నేతల సమావేశం అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ' తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా అధికారంలోకి వస్తాం. పశ్చిమ బెంగాల్ తరహాలో తెలంగాణలో అధికారంలోకి వస్తాం. కీలక నేతలు మా పార్టీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారు. పార్టీ నేతల మధ్య విభేదాలు లేవు... భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ అధ్యక్షుడు తెలంగాణకు వస్తారు. ప్రజా సమస్యలపై పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది. కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ నిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాలు తర్వాత ఎంపీ , ఎమ్మెల్యేలతో కలిసి మరోసారి సమావేశం అవుతాం. రాష్ట్రంలో అధికారం రావడానికి రోడ్ మ్యాప్ తయారు చేయాలని ఆదేశించారు. 937 మండలాలలో పార్టీని బలోపేతం చేస్తున్నాం. చాలా మంది నేతలు మా పార్టీలో చేరేందుకు రెడీగా ఉన్నారు' అని తెలిపారు.

## వెల్లంపల్లిని వైసీపీ నేతలే

## పుచ్చిపోయిన వంకాయలతో కొడతారు

వెల్లంపల్లిని త్వరలోనే ఆయన సొంత పార్టీ నాయకులే పుచ్చిపోయిన వంకాయలతో కొడతారని ఎద్దేవా చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని పిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదని బుద్దా వెంకన్న హెచ్చరించారు. పార్టీ కోసం నాలుగడుగులు వెనక్కి తగ్గినా, శత్రువు పైకి వెళ్లేందుకు పది అడుగులు ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లతో పాటు పలువురు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కుర్చీ కోసం సొంత

## పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో 151 సీట్లతో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ', 'క్రిమినల్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించారు.గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి.. కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలను, నేతలనే బలితీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి సుధాకర్, అమర్నాథ్ గౌడ్, దళిత బిడ్డ డోర్ డెలివరీ ఘటనలే గత ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. దేవరపల్లిలో మునేశ్వరరావు, పలాసలో దానయ్య యాదవ్, పెంటపాడులో సింగయ్య, కడపలో దస్తగిరి, మాచర్లలో చెన్నారెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్ బాధితులుగా మారారని చెప్పుకొచ్చారు. పలాసలో చనిపోయిన నిరుపేద కూలీ దానయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్, హత్య చేసిన వారిని వెళ్లి పరామర్శించడం దారుణమని మండిపడ్డారు. 44 ఏళ్ల నిరుపేద బీసీ బాధితుడు దానయ్య యాదవ్ చనిపోతే 'వయసైపోయింది' అని జగన్మోహన్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు.పదవులు అనుభవించడానికి అవినాశ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, జోగి రమేష్, అంబటి రాంబాబులకు వయసు అడ్డురాలేదా అని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒకసారి నిజ నిజాలు ఆలోచించుకోవాలని.. పాము పడగ నీడన బతుకుతున్నారని తెలిపారు. వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను బలిపీఠం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి 'నా బడుగు బలహీన వర్గాలు' అని ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక తీవ్రంగా ఇబ్బంది పెట్టారన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు బీసీలకు అండగా ఉన్నది తెలుగుదేశం పార్టీయే అని పేర్కొన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ అమలు చేసి, కులమతాలకు అతీతంగా ఎంతోమంది బీసీ, బడుగు బలహీన వర్గాల యువతకు ఉద్యోగాలు అందించామని వెల్లడించారు. బీసీలను బ్యాక్‌బోన్‌గా మార్చుకునే దిశగా ఒక్కో కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## డీఎస్సీపై సీబీఐ విచారణ చేపట్టే వరకు నిరసనలు ఆగవు'

మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పిలుపు మేరకు మెగా డీఎస్సీ అక్రమాలపై నగరిలో మూడో రోజు రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి ఆర్కే రోజా ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు జరుగుతున్నాయి. నగరి రిలే నిరాహారదీక్షకు తిరుపతి, చిత్తూరు జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ..'మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి. ప్రధాని మోదీ ఏపీలో జరుగుతున్న పరిణామాలపై వెంటనే దృష్టి పెట్టాలి, చర్యలు తీసుకోవాలి. మెగా డీఎస్సీని దగా చేశారు. మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అనర్హులకు ఉద్యోగం ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ దీక్షా శిబిరాలపై వెన్నుపోటు పార్టీ నేతలు దాడులు చేస్తున్నారు. బూతులు తిడుతూ, కోడి గుడ్లతో దాడులు చేస్తున్నారు. లంచాలు దండుకుని ఇష్టం వచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇ?వ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. యువతకు అండగా నిలబడి వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది' అని తెలిపారు.అనంతరం, భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతిలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపడుతాం. సీబీఐ విచారణ చేపట్టే వరకు నిరసనలు ఆగవు అని వ్యాఖ్యానించారు.

# సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.

రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి..

2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరిం చాలని నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి మంత్రి ఉత్తమ్ శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో ఈ మండళ్లు తప్పనిసరిగా సమావేశం కావాలని సూచించారు. జలాశయాల్లో నీటి నిల్వలు, భవిష్యత్ నీటి ప్రవాహాలు, స్థానిక వర్షపాతం, తాగునీటి అవసరాలు, ఆయకట్టు పరిస్థితులను సమీక్షించి ఏయే పంటలు వేయాలో రైతులకు శాస్త్రీయ సూచనలు ఇవ్వాలన్నారు. శనివారం నుంచే సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.

వరి వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు..

నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాజెక్టుల కింద వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలను రైతులు సాగు చేయవద్దని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఒకసారి నీరు అందినా పంటల తర్వాతి దశలో నీరు అందించడంపై అనిశ్చితి నెలకొందని.. అందువల్ల ప్రతి ఆయకట్టులో ఎంత సాగునీరు అందించగలమో, ఎక్కడ నీటి పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, అధికారులు రైతులకు ముందే తెలియజేయాలని ఆదేశించారు.నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయికి చేరుకోనందున ఆయా ఆయకట్టు ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన నీటి నిల్వలను పరిరక్షించాలని గ్రామీణ నీటిసరఫరా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలనిరాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నీటిపారుదల, వ్యవసాయ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సంబంధిత వర్గాలతో కూడిన జిల్లా నీటిపారుదల సలహా మండళ్లు ప్రతి పంట కాలానికి ముందు, పంట సీజన్‌లో తప్పనిసరిగా సమావేశమై జలాశయాల నీటి నిల్వలు, ఆశించదగిన నీటి ప్రవాహాలు, స్థానిక వర్షపాతం, తాగునీటి అవసరాలు, కమాండ్ ఏరియాల్లోని సాగు పరిస్థితులను సమగ్రంగా సమీక్షించి రైతులకు శాస్త్రీయమైన, విశ్వసనీయమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వీలైన జిల్లాల్లో రేపటి నుంచే నీటిపారుదల సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ మండళ్లు కేవలం నీటి విడుదలలపై నిర్ణయాలు తీసుకునే వేదికలు మాత్రమే కాకుండా రైతులు ఏ పంట వేస్తే భవిష్యత్తులో నష్టపోకుండా ఉంటారో ముందుగానే తెలియజేసే బాధ్యతాయుతమైన వ్యవస్థగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న జలాశయాల నీటి నిల్వలు, రుతుపవనాల మిగిలిన కాలంలో వర్షపాతం అంచనాలను పరిశీలిస్తే అత్యంత జాగ్రత్తతో పంటల ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

# చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు.ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇన్‌ఛార్జిలకు శిక్షణా తరగతులను నిర్వహించారు. శిక్షణా తరగతులకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల్లో నాయకత్వం పెంపొందించడానికే శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకోవాలని.. ప్రభుత్వం చేసే మంచిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రభుత్వం చేసిన మంచిని చెప్పుకోకుంటే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుందన్నారు. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలని... గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని నిర్దేశించారు.డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని.. దానికి గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగామని సీఎం వెల్లడించారు. డీఎస్సీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని చక్కగా చెప్పగలిగామన్నారు. కాబట్టే... గొడ్డలి పార్టీ మినహా కొన్ని పార్టీలకు చెందిన నేతలు ఎలాంటి తప్పులు జరగలేదని బహిరంగంగానే చెబుతున్నారని తెలిపారు. డీఎస్సీ ద్వారా రిక్రూటైన టీచర్లే ఇవాళ(శనివారం) గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళన చేపట్టారన్నారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజలకు వివరించగలిగితే... గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలే అడ్డుకుంటారని చెప్పారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనే దానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే నిదర్శనమన్నారు.పారదర్శకంగా వ్యవహరించి.. వాస్తవాలు చెబితే ప్రజలే కుట్రలను ఛేధిస్తారనడానికి కర్నూలులో గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా టీచర్ల ఆందోళనే ఉదాహరణ అని సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా... వ్యవస్థలను గాడిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సాధారణ కార్యకర్తకైనా, పార్టీ అగ్రనాయకుడికైనా పార్టీనే సుప్రీం అని అన్నారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేం జరుగుతున్నాయనే అంశాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని.. పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో జీరో టాలరెన్స్ అని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు. ఏ ఎన్నికలు జరిగినా... ప్రతి బూత్‌లోనూ గడిచిన ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువే రావాలని సూచించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై చాలా ప్రభావం చూపుతుందన్నారు. యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, మండల అధ్యక్షులకు గౌరవం దక్కేలా చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు కానీ అంత రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహి ంచారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరు గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శించారు. అయినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటి? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమర్శించారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు.

# చంద్రబాబు సర్కార్ నిర్ణయం మహిళలు, చిన్నారులకు చీకటి రోజు

రాజకీయ ఈర్ష్య తో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. మంత్రి వర్గం తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. 'దిశ'ను నిర్వీర్యం చేయడం కాదు.. మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వానికి హితవు పలుకుతూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శుక్రవారం పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..'దిశ'ను ఉపసంహరించుకుంటూ చంద్రబాబు ప్రుభుత్వం తీసుకున్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, చిన్నారులకు ఒక చీకటి రోజు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను రాజకీయ ఈరఈ?ష్యతో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరం. మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 'దిశ'ను తీసుకొచ్చింది.నేరం జరగకుండా నిరోధించడం నుంచి, నేరం జరిగితే వెంటనే స్పందించడం, బాధితులకు రక్షణ, వేగంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, చార్జిషీటు, ప్రత్యేక కోర్టుల ద్వారా సత్వర న్యాయం వరకు ఒక సమగ్ర వ్యవస్థను నిర్మించాం. మహిళలు ప్రమాదంలో ఉన్నప్పుడు ఫోన్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కినా, ఫోన్‌ను ఐదు సార్లు షేక్ చేసినా నిమిషాల వ్యవధిలో పోలీసులు స్పందించే వ్యవస్థ తీసుకొచ్చాం. 1.51 కోట్ల మంది 'దిశ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. 'దిశ' ద్వారా వచ్చిన 31,607 అత్యవసర కాల్స్‌ను అప్పట్లో మా ప్రభుత్వంలో పోలీసులు పరిష్కరించారు. 18 ప్రత్యేక మహిళా పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా పోలీసును అందుబాటులోకి తీసుకొచ్చి 13,500 మందితో క్షేత్ర స్థాయి భద్రత, రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించాం. 900 ద్విచక్ర వాహనాలు, 163 నాలుగు చక్రాల వాహనాలతో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశం లేకుండా ఈ కేసుల దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాలకు ప్రాధాన్యం ఇస్తూ ఆరు నగరాల్లో ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేశాం. సత్వర విచారణ కోసం 13 ప్రత్యేక పోక్సో కోర్టులు, 12 మహిళా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేశాం. 2,17,467 మంది లైంగిక నేరస్తుల వివరాలతో ప్రత్యేక డేటా బేస్‌ను రూపొందించాం. అందుకనే 'దిశ' విజయవంతంగా మహిళలకు, చిన్నారులకు గొప్ప భద్రతా సేవలను అందించింది. 2017లో మహిళలపై నేరాల దర్యాప్తుకు సగటున 156 రోజులు పట్టగా, 2022 నాటికి అది 28 రోజులకు తగ్గించగలిగారు. 164 అత్యాచారం కేసులు, 378 లైంగిక నేరాల కేసుల్లో కేవలం 7 రోజుల్లోనే ఛార్జిషీట్లు దాఖలు చేశారు. తీవ్రమైన కేసుల్లో 51 శాతానికిపైగా నిందితులను 48 గంటల్లోపు అరెస్టు చేశారు. గతంలో డీఎన్ఏ నివేదికలకు నెలలు పట్టేది. 'దిశ' ఫోరెన్సిక్ వ్యవస్థతో వాటిని రోజుల్లోనే అందించే పరిస్థితి తీసుకొచ్చాం. 214 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయి. మే 2024 నాటికి మహిళలపై నేరాలు 27 శాతం తగ్గాయి. వార్షిక సగటు కేసులు 14,338 నుంచి 10,426కు తగ్గాయి. ఇదీ 'దిశ' ఇచ్చిన భరోసా.. ఇవీ 'దిశ' సాధించిన ఫలితాలు.

# డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారు

మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకోవట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భం గా ఆయన సరదాగా స్పందిస్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించడంతో సభలో మరో సారి నవ్వులు విరిశాయి.అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.ఎల్లకాలం స్ఫూర్తిదాయకమని కొనియా డారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన సిద్ధాంతకర్త, స్వయంపాలన స్వాప్నికుడు 'సర్' జయంతిని పురస్కరించుకొని 'ప్రత్యేక పోరు'లో ఆయనతో ఉన్న అనుబంధాన్ని కేసీఆర్ నెమరేసుకున్నారు.

# ఎన్నికలకు సిద్ధంకండి.. ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలు ఉండండి

కనీసం 3 నిమిషాలైనా గడిపి, వైసీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం తెచ్చిన సంక్షేమాన్ని క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఈ ఉదయం మంత్రులతో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు సూచించారు.ఇదే సమావేశంలో అసెంబ్లీ వ్యూహంపైనా చర్చించారు. రాష్ట్రంలో ఉన్న ఎల్-నినో పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. జలాశయాల్లోకి నీరు చేరుతుండటం కొంత ఊరటని చ్చినప్పటికీ... ప్రభుత్వం వైపు నుంచి తొలి ప్రాధాన్యత తాగునీటి సరఫరాకే ఇవ్వాలని, ఆ తర్వాత పశుగ్రాస కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభను సరైన వేదికగా మలుచుకోవాలని మంత్రులకు పిలుపునిచ్చారు.రాష్ట్ర కేబినెట్ సమావేశానికి ముందు విద్యుత్, ఐటీ, సమాచార శాఖల మంత్రి నారా లోకేశ్ (భీతీతీ రాశీనివంప్త్ర) మంత్రులతో ప్రత్యేకంగా బ్రేక్ ఫాస్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీల ప్రధానంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాల్సిన ప్రజా సమస్యలపై మంత్రులకు ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే అంతా సమాయత్తం కావాలని మంత్రులకు పిలుపునిచ్చారు.ఇక స్థానిక పోరులో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులే కైవసం చేసుకునేలా పక్కా స్కెచ్‌తో ముందుకెళ్లానని సాగాలని నారా లోకేశ్ సూచించారు. ఈ సందర్భం గా క్షేత్రస్థాయి ప్రచారంపై ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి ఏ విధంగా గాడిలో పెట్టిందనే విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రచారంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలైనా ఉండి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షుణ్ణంగా వివరించాలని దిశానిర్దేశం చేశారు.కాగా, ఇదే సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాల్సిన ముఖ్యమైన అంశాలపై కూడా ఈ భేటీలో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న ఎల్-నినో పరిస్థితులను సభ వేదికగా ప్రజలకు వివరిద్దా మని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీవే క్షుద్ర రాజకీయాలు!

ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన కేటీఆర్.. ఈ విషయంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలి. ..తెలంగాణ ఉద్యమ స్థాయిలో ఈ జల ఉద్యమం వస్తది అన్నారు.తెలంగాణ నీటి హక్కులకు మించిన మరో ప్రాధాన్యత మా పార్టీకి లేదు. నదీ జలాల్లో కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుంది. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే ఎజెండాను ఒప్పుకొని ఎలా మీటింగ్‌కి హాజరవుతుంది? ,ప్రభుత్వానికి సిగ్గు ఉంటే... ఈ ప్రభుత్వానికి సమావేశానికి ఎలా హాజరవుతారో ప్రభుత్వం చెప్పాలి అన్నారు.తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా?..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పుచేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలి.నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నది. ఇదే జరిగితే కచ్చితంగా బిఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుంది. నదుల నుంచి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తిపోసుకుంటే... ముఖ్యమంత్రికి కనీసం సోయి లేదు. మేము లక్షల మంది రైతులతో వెళ్లి పంపులు ఆన్ చేస్తామంటేని ఈరోజు పంపులని మహబూబ్నగర్ జిల్లాలో ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వం..మహహబూబ్ నగర్ జిల్లా అని, మా పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు అన్నారు.మహబూబ్ నగర్ బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి కనీసం సోయి లేదు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



జోగులాంబ గద్వాల జిల్లా...

# శాకాంబరీ దేవి అమ్మవారి దర్శనం





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 08అలంపూర్ దక్షిణ కాశి ఐదవ శక్తి పీఠముగా పిలువబడే శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు , పండ్లు , పూలతో శాకాంబరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇస్తున్న జోగులాంబ అమ్మవారు...

## నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఎమ్మెల్యే కేపీ వివేక్‌తో కలిసి పాల్గొన్న జలిగాం రాకేష్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 8( లోకల్ గైడ్ ప్రతినిధి):131వ డివిజన్ సంజీవయ్యనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గౌరవ ఎమ్మెల్యే కేపీ వివేక్తో కలిసి జలిగాం రాకేష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు కమిటీ చేస్తున్న కృషిని నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులతో పాటు డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సతిరెడ్డి, సోమేష్, గంగాధర్, అజయ్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# దాచారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

పాల్గొన్న విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్



హైదరాబాద్, ఆగస్టు 8: (లోకల్ గైడ్ ప్రతినిధి):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా సాగాయి.ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను ఎత్తుకుని పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు పోతురాజు వేషధారణతో అలరించడంతో పాటు జానపద నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి అభినందించారు.సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలికార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సాంస్కృతిక పండుగ అని అన్నారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.విద్యార్థులకు పుస్తక విద్యతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలు, పండుగల విశిష్టతను పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఘనంగా నిర్వహణపాఠశాలలో బోనాల పండుగను నిర్వహించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ దుస్తులు, బోనాలు, పోతురాజు వేషధారణతో వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పాటలు, జానపద నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి, గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు, ఉపసర్పంచ్ కోడిముంజ అనిత విక్రమ్, వార్డు సభ్యులు మారవేణి దివ్యరాజు, బర్ల రమేష్ పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, శ్రీను, దావీద్, ఆనంద్, సురేష్తో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

## కొందుర్గ్ మండలం ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం చైర్మన్ గా తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి నియామకం..

ఎమ్మెల్యే శంకరన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు..



లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్...రంగారెడ్డి జిల్లాలో నీ షాద్ నగర్ నియోజక వర్గం కొందుర్గ్ మండల ప్రాథమిక వ్యవసాయ శాఖ. సహకార సంఘం చైర్మన్ గా తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి నియామక పత్రశీ నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరన్న చేతుల మీదుగాఅందుకున్నారుకొందుర్గ్ మండలంలోని రేగడి చిక్కమ్రి గ్రామానికి చెందిన ఆయన తన చిన్ననాటి నుండి రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించేసారు ఈ ప్రాంత ప్రజల మరియు రైతుల బాధలను చూసి చాలా చలించిపోయేవారు ఆయన ఈ ప్రాంతానికి ఎలాగైనా మేలు చేయాలని ఆలోచిస్తూ పరితపించి పోయేవారు ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించి వివిధ అంచెలంచెలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ నమ్మకం గల నాయకుడిగా నిలిచారు తన విద్యాభ్యాసం చేసే ఈరోజుల్లో విద్యార్థి సంఘం నేతగా అటు తర్వాత యూత్ కాంగ్రెస్ నేతగా సింగిల్ విండో డైరెక్టర్ గా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పనిచేసి పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి ఇ క్కడి ప్రాంతం అభివృద్ధికి ఆయన ఆలోచన అంకితః భావం ఎంతగానో అభివృద్ధిని చేసి వేసి చూపింది నిజాయితీకి నిలువు చిరునామా గా పార్టీ అధిష్టానం చేత మంచి గౌరవం ఆయనపై అభిమానంసంపాదించుకున్నాడు.కొందుర్గ్ మండలం ప్రాథమిక వ్యవసాయక సంఘం ఛైర్మన్ గానియమించబడటం పట్ల చాలా సంతోష పడుతూ ఇక్కడి ప్రజలు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఇంత పెద్ద బాధ్యతలో నియమించిననదుకు ముందుగా ప్రజా ప్రభుత్వ అధినేత ముక్య మంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ జనరల్ చల్లా వంశీ చంద్ రెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కొత్తూరు మండలం మాజీ జడ్పీటీసీ తనయుడు మామిడి శామ్ సుందర్ రెడ్డి నియోజక వర్గంలోని వివిధ హోదాలలో కొనసాగుతున్న పార్టీ పెద్దలకు అన్ని మండల అధ్యక్షులకు గ్రామ కమిటీ అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ సైనికులకు కృతజ్ఞతలు తెలుపూ ప్రభుత్వం తరపున ప్రజలకు రైతులకు ఎల్లవేలల అందుబాటులో ఉంటూ వారికి సహాయం చేస్తూ మరి రైతు సంకల్పం వారి సాధన అభివృద్ధికి నిరంతరం పాటూ పడతాననీ ఈసందర్భంగా తెలిపారు....

## చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి.. గతంలో దరఖాస్తు చేసిన వారికి మళ్లీ అవసరం లేదు



లోకల్ గైడ్ ఆమనగల్లుఆగస్టు 8: రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించింది. శనివారం నుంచి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15వ తేదీ నుంచి కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఈ ప్రక్రియను చేపట్టారు. దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి చివరి తేదీ లేదని అధికారులు స్పష్టం చేశారు.కొత్త పింఛన్ల మంజూరులో ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, బోదకాలు, డయాలసిస్ బాధితులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అలాగే దివ్యాంగుల కేటగిరీలో థాలసీమియా, సికిల్‌సెల్, హిమోఫిలియా బాధితులకు పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.ఆదాయ పరిమితులుపింఛన్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్నవారు అర్హులుగా పరిగణించబడతారు. అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు అనర్హులు. అదేవిధంగా మూడు ఎకరాల కంటే ఎక్కువ మాగాణి భూమి లేదా ఏడున్నర ఎకరాల కంటే ఎక్కువ మెట్ట భూమి ఉన్నవారు అర్హులు కారు.ప్రభుత్వ, ప్రైవేటు, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, వైద్యులు, కాంట్రాక్టర్లు, వృత్తి నిపుణులు, ఆయిల్, రైస్ మిల్లులు, పెట్రోల్ పంపులు, రిగ్‌ల యజమానులు, వారి తల్లిదండ్రులు కూడా పింఛన్‌కు అనర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటికే ప్రభుత్వ పింఛన్ లేదా స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్ పొందుతున్న వారు, నాలుగు చక్రాల లేదా భారీ వాహనాలు కలిగి ఉన్నవారు కూడా అర్హులు కారు.గతంలో దరఖాస్తు చేసిన వారికి మళ్లీ అవసరం లేదుగతంలోనే పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే తమ దరఖాస్తు ఇప్పటికే నమోదై ఉందో లేదో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారుల ద్వారా ధ్రువీకరించుకోవాలని సూచించింది.కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు ప్రభుత్వం సూచించిన వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి వివరాలతో నింపి గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులకు లేదా మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో సమర్పించాలి. పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించారు .

## చెరుకుపల్లి కాలనీలో ఘనంగా నల్లపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు




కుత్బుల్లాపూర్,ఆగస్టు 08, (లోకల్ గైడ్ ప్రతినిధి)చింతల్ ఐడిపిఎల్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీలో శ్రీ నల్లపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి నిర్వహించనున్న ఈ బోనాల ఉత్సవాలకు కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఏడాది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకోవడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ప్రజలు తమ భక్తిని చాటుకుంటారు. ఈ నేపథ్యంలో చెరుకుపల్లి కాలనీలో నల్లపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ముఖ్య అతిథులకు సాదర ఆహ్వానంబోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న పలారం బండి ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడ శ్రీ జాలిగం రాకేష్ మరియు ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ చైర్మన్ శ్రీమతి తుర్కపల్లి కిరణ్మయి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని కలిసి సాదరంగా ఆహ్వానించారు.ముఖ్య అతిథుల సాన్నిధ్యంలో బోనాల ఉత్సవాలు, పలారం బండి ప్రదర్శన మరింత వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి కాలనీ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఏర్పాట్లునల్లపోచమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ, పలారం బండి ప్రదర్శన తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాలనీ ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా కమిటీ సభ్యులు చర్యలు చేపడుతున్నారు. కాలనీలో పండుగ వాతావరణం నెలకొనేలా ప్రత్యేక అలంకరణలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు.కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ నిర్వహణపృథ్వి కిరణ్, లడ్డు, శ్యామ్, సాయి గౌడ్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నల్లపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు.బోనాల పండుగ కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప పండుగ అని నిర్వాహకులు తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ, యువతకు మన సంస్కృతి, ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునల్లపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కాలనీ ప్రజలతో పాటు చింతల్, ఐడిపిఎల్ పరిసర ప్రాంతాల ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. చెరుకుపల్లి కాలనీ, చింతల్, ఐడిపిఎల్ మంగళవారం, ఆగస్టు 11సమయం: సాయంత్రం 6 గంటల నుంచిభక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న నల్లపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు.జై నల్లపోచమ్మ తల్లి.. జై బోనాలు!

## పోలీస్--ప్రజల మధ్య బంధం బలోపేతమే 'సహచరి' లక్ష్యం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 8:- పోలీస్--ప్రజల మధ్య పరస్పర అవగాహన, నమ్మకాన్ని పెంపొందించడమే 'సహచరి' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని డీసీపీ ట్రాఫిక్--కె. రాహుల్‌రెడ్డి, ఐపీఎస్ అన్నారు. మల్కాజిగిరిలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన 'సహచరి' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు భద్రత, పోలీస్ సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, ప్రజలు పోలీసులను సంప్రదించే విధానం తదితర అంశాలను వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు, ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.సమాజ భద్రతలో 'సహచరి' సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్--112, సైబర్ మోసాలకు గురైనప్పుడు ఫిర్యాదు చేసేందుకు 1930 హెల్ప్‌లైన్‌ను వినియోగించాలని అవగాహన కల్పించారు.

## స్నేహమే కాదు.. ఆపదలో అండగా నిలిచిన 2004 బ్యాచ్ మిత్రులు

మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్, డాక్టర్ భాదవత్ రవి ఆధ్వర్యంలో రూ.27 వేల ఆర్థిక సాయం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి):లోకల్ గైడ్, ఆగష్టు 8 : స్నేహబంధానికి నిజమైన అర్థాన్ని చాటుతూ మిత్రుడి కష్టకాలంలో అండగా నిలిచారు మాదారం కే.వి. విద్యానికేతన్ 2004 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీకి చెందిన తమ మిత్రుడు రమేష్ తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్, డాక్టర్ భాదవత్ రవి తదితర 2004 బ్యాచ్ స్నేహితులు దశదినకర్మ కార్యక్రమానికి హాజరై రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మిత్రుడి కుటుంబానికి తమ వంతు సహాయంగా పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.27 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తల్లి మృతితో విషాదంలో ఉన్న రమేష్ కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఎలాంటి కష్టకాలంలోనైనా మిత్రులంతా కుటుంబ సభ్యుల మాదిరిగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ కుమార్, డాక్టర్ భాదవత్ రవి మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచి కొనసాగుతున్న తమ స్నేహబంధం కేవలం కలుసుకోవడం వరకే పరిమితం కాదని, మిత్రుల్లో ఎవరికి కష్టం వచ్చినా అందరం ఒక్కటై అండగా నిలవడమే తమ లక్ష్యమని తెలిపారు. స్నేహితుల కుటుంబాలకు ఆపద సమయంలో చేతనైన సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.గతంలోనూ సేవా కార్యక్రమాలు2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గతంలోనూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.



కొద్ది నెలల క్రితం అకాల మరణం చెందిన గుంపెలగూడెం గ్రామానికి చెందిన తమ స్నేహితుడు వీరన్న కుమార్తె పేరుపై రూ.1.10 లక్షలు డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి భరోసాగా నిలిచారు. తమ బ్యాచ్‌లోని మిత్రుల కుటుంబాలకు ఎప్పుడు అవసరం వచ్చినా సమష్టిగా స్పందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు.గురువుకు ఘన సన్మానంతమకు విద్యాబుద్ధులు నేర్పిన కే.వి. విద్యానికేతన్ కరెస్పాండెంట్ కె.వి. రంగారావును పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి గురువుపట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. తమ జీవితాలను తీర్చిదిద్దడంలో గురువు అందించిన మార్గదర్శకత్వాన్ని వారు గుర్తుచేసుకున్నారు.2004 బ్యాచ్‌కు చెందిన పలువురు ప్రస్తుతం ఎన్ఆర్ఐలుగా, పాఠశాల చైర్మన్లుగా, బ్యాంకు మేనేజర్లుగా, వివిధ ఉద్యోగాల్లో, రాజకీయ రంగంలో, సర్పంచులు, వార్డు సభ్యులుగా కొనసాగుతూ సమాజానికి సేవలు అందిస్తున్నారు. చిన్ననాటి స్నేహాన్ని నేటికీ కొనసాగిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో బోడా రమేష్ నాయక్, అజ్మీర సురేష్ నాయక్, బట్టు వీరు, బాలు, లచ్చు, బానోత్ నాగేష్, దుప్పటి గోవిందు, పోతనబోయిన ఉమా, రావు రాంబాబు, అజ్మీర రజిని తదితరులు పాల్గొన్నారు.

# బటర్‌ఫ్లై ఎగ్జిబిషన్. ప్రారంభం



ఖమ్మం:(లోకల్ గైడ్)ఆగస్టు 8,ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వివిధ రకాల సీతాకోకచిలుకలు, వాటి జీవన విధానం, ప్రకృతిలో వాటి ప్రాధాన్యతను తెలియజేసేలా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు.చిన్నారులు, యువత, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తూ వాటర్ ఫాల్స్ జాయింట్ బ్రేక్ డాన్స్ కొలంబస్ సీతాకోకచిలుకల విశేషాలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. చిరు తిండి వస్తువులు షాపింగ్ మాల్స్ ప్రకృతి, జీవ వైవిధ్యంపై అవగాహన కల్పించేలా ఆగస్టు నెల మొత్తం అందుబాటులో ప్రదర్శనను రూపొందించారు. ఎగ్జిబిషన్‌లో ప్రవేశానికి ఒక్కొక్కరికి రూ.50 టికెట్గా నిర్ణయించారు.ఖమ్మం నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బటర్‌ఫ్లై ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని నిర్వాహకులు జానకి రామయ్య కోరుతున్నారు.

# వంగూరి వాచకం- నవరత్నాలు



3.అడుగు కదలాలి
నడకకు
తలుపు వేయాలి
బలుపుకు.

4 . కొందరు
కారణ జన్ములు
మరికొందరు
రణ జన్ములు.

5.చిరుకోపం
ఒక మంచి ఆభరణం
పెనుకోపం
కొంపముంచు కారణం.

6.ఉంటేనే సరిపోదు
ప్రణయం
తింటేనేగా నిలిచేది
ప్రాణం.

7.నిలకడ లేని
పసిడి
అలజడిలో
మనిషి.

8.అందం,ఐశ్వర్యం మాత్రమే
ఆనందానికి కాదుగా ముద్ర
అందరికీ ఒకే విధమైన
ఆనందాన్నిస్తుందిగా గాఢ నిద్ర.

1. ఎదుటివారిలో లేనిదాన్ని
మరీ మరీ ప్రస్తావించదవేల
ఎన్నో ఉండి ఉంటాయి కదా
వాటినెందుకు ప్రశంసించవు.

2.తడబడితే
విరుస్తావు పెదవి
తెగబడితేనే
వరిస్తుంది పదవి.

9.అందరికీ ఆదిత్యుడే
ఫ్రీగా అందించేవాడు నాడు
కొనేది తినేది మనమే
డీ విటమిన్ బిల్లలు నేడు.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక



## ఘనంగా శ్రీ పలారం బండి బోనాల పండుగ మహోత్సవం
## అమ్మవారి ఆశీస్సులతో వైభవంగా నిర్వహణకు ఏర్పాట్లు

ముఖ్య అతిథిగా ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాలిగం రాకేష్‌కు ఆహ్వానం

అంబేద్కర్ నగర్ తరఫున ఆహ్వానం అందించిన అధ్యక్షుడు ఎస్. దిలీప్ గౌడ్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 8( లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించనున్న శ్రీ పలారం బండి బోనాల పండుగ మహోత్సవంను స్థానిక భక్తులు, మహిళలు, యువత, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పలారం బండి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణలో తరతరాలుగా కొనసాగుతున్న బోనాల సంప్రదాయాన్ని కాపాడుతూ, భక్తి భావాన్ని, సామాజిక ఐక్యతను చాటేలా ఈ మహోత్సవాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు.ముఖ్య అతిథిగా జాలిగం రాకేష్‌కు ఆహ్వానంఈ సందర్భంగా నిర్వహించనున్న పలారం బండి బోనాల పండుగమహోత్సవానికిఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ జాలిగం రాకేష్ గారిని ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు.అమ్మవారి పండుగకు ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులను ఆశీర్వదించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరుతూ ఆహ్వానం అందించారు. ఈ ఆహ్వాన సందర్భంగా స్థానికంగా బోనాల పండుగ ప్రాముఖ్యత, కార్యక్రమ ఏర్పాట్లు, భక్తుల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు.అంబేద్కర్ నగర్ తరఫున ఆహ్వానంఅంబేద్కర్ నగర్, కుత్బుల్లాపూర్ ప్రాంత తరఫున అంబేద్కర్ నగర్ అధ్యక్షుడు ఎస్. దిలీప్ గౌడ్ ఈ ఆహ్వానాన్ని అందించారు. బోనాల పండుగ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబాల్లో ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఏర్పాట్లుశ్రీ పలారం బండి బోనాల పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు స్థానికంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారికి బోనాలు సమర్పించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు, పండుగ వాతావరణం ఉట్టిపడేలా ప్రాంతాన్ని అలంకరించేందుకు చర్యలు చేపడుతున్నారు.మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించనుండగా, భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నారు. స్థానిక కళాకారులు, యువత భాగస్వామ్యంతో పండుగను ఘనంగా నిర్వహించేందుకు కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకోనున్నాయని నిర్వాహకులు తెలిపారు.తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాలుతెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, కుటుంబాలు, కాలనీలు, గ్రామాలు సామూహికంగా బోనాల పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.బోనాల సందర్భంగా అమ్మవారికి నైవేద్యంగా బోనం సమర్పించడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ప్రజలు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజలంతా ఒక్కచోట చేరి భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.పండుగ విజయవంతం కావాలని ఆకాంక్షఅమ్మవారి ఆశీస్సులతో శ్రీ పలారం బండి బోనాల పండుగ మహోత్సవం అత్యంత ఘనంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని నిర్వాహకులు, స్థానిక భక్తులు ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో అంబేద్కర్ నగర్, కుత్బుల్లాపూర్ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.ఈ బోనాల మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భక్తులు, స్థానిక ప్రజలు, యువత, మహిళలు సమన్వయంతో పండుగను విజయవంతం చేయాలని కోరారు.జై మహంకాళి!జై బోనాలు!

## రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన మోడీ ప్రభుత్వం

విజయ సారధి సిపిఐ జిల్లా కార్యదర్శి




లోకల్ గైడ్ ఆగస్టు 8 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడానికి రాజ్యాంగ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న మోడీ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి అన్నారు డోర్నకల్ మండల కేంద్రం రైల్వే స్టేషన్ సెంటర్లో సిపిఐ పాదయాత్ర ప్రచార యాత్రలను జిల్లా కార్యదర్శి బి విజయ సారధి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి ప్రారంభిశీచి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం యువతకు ఏటా కూటి ఉద్యోగాలు ఇస్తానని ప్రగల్బాలు పలికి ఇలాంటి ఉద్యోగ కల్పన చేయకపోవడం విద్యార్థుల ప్రతిష్టాత్మకమైన ప్రవేశ పరీక్షల పేపర్లు లీక్ కావడం, వ్యవసాయ కార్మికుల ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం, కార్పొరేట్ల సంపద గత 12 సంవత్సరాలుగా ఒక శాతం కుబేర్ల దగ్గర 46% సంపద పోగు పడటం, కేవలం మూడు శాతం సంపద మాత్రమే 50 శాతం అట్టడుగు వర్గాల తుల్లో ఉండడం అసమానతల తీవ్రతకు అద్దం పడుతుందని, వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ బ్యాంకులకు ఎగనామా పెట్టి విదేశాలకు పారిపోయిన తన అణువులను తీసుకురావకపోవడం, ఒక్క రూపాయ ధనాన్ని కూడా వెలికితీయకపోవడం, పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించకపోవడం మోడీ ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం అని ఇలాంటి దివాళ కోరు ప్రభుత్వం అధికారంలో ఉండడానికి ఏమాత్రం అవకాశం లేదని తీవ్రంగా విమర్శించారు డోర్నకల్ పట్టణము నుండి పాదయాత్రగా సిపిఐ బృందం,ఉయ్యాలవాడ,వెన్నారం, బూరుగుపాడు గొల్లచర్ల గ్రామం వరకు కొనసాగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తురక రమేష్, పట్టణ కార్యదర్శి, పట్టణ కార్యదర్శి ఎల్లావుల నరసింహారావు,కె ప్రబెష్, ప్రభాకర్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కలగూర నాగరాజు,రేపాకుల పాపయ్య,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## బల్లునగర్ తండా అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు మంజూరు

సీసీ రోడ్డుకు శంకుస్థాపన.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు సర్పంచ్ భూల్లి కృతజ్ఞతలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి):లోకల్ గైడ్, ఆగష్టు 8 : మండలంలోని వెంకట్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని బల్లునగర్ తండా అభివృద్ధికి మరో ముందడుగు పడింది. వి.బి.జి. రాంజీ ఫండ్స్ నుంచి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించడంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ చూపారని గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. మంజూరైన నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్యా తండా సర్పంచ్ బానోత్ భూల్లి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, తమ గ్రామపంచాయతీ అభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించడంపై కృతజ్ఞతలు తెలిపారు.బల్లునగర్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలకు ఎంతో సౌకర్యం కలగడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగుతాయని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలోని మిగిలిన అభివృద్ధి పనులకు కూడా ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన నిధులను తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ భూల్లి తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్, ఉప సర్పంచ్ బానోత్ రమేష్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ కృష్ణ, వెంకట్రాం గణేష్, గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తండాలో అభివృద్ధి పనులు వేగవంతం కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కన్నీటి వేళ కొండంత అండ..
## కష్టాల్లో మనీషా లక్ష్మీ మదన్‌లాల్ భరోసా




ఖమ్మం జిల్లా, కారేపల్లి ( సింగరేణి): లోకల్ గైడ్, ఆగష్టు ఆగష్టు 8: ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు మనీషా లక్ష్మీ మదన్‌లాల్ శనివారం సింగరేణి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను పరామర్శించడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించి ధైర్యం చెప్పారు.మాదారం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న కట్టుగూడెం గ్రామానికి చెందిన మాజీ దిశా కమిటీ సభ్యులు లకావత్ లక్ష్మణ్, ప్రజాపక్షం విలేకరి లకావత్ రాముల నాయనమ్మ లకావత్ అంజి (101) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మనీషా లక్ష్మీ మదన్‌లాల్ వారి ఇంటికి వెళ్లి మృతురాలి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన తాటి నారాయణ (60) మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన పొదిరి శ్రీను పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మనీషా లక్ష్మీ మదన్‌లాల్ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబానికి అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు.మరణించిన వారి కుటుంబాలను పరామర్శించడమే కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని సైతం స్వయంగా కలిసి ధైర్యం చెప్పడం ద్వారా ప్రజల పట్ల తనకున్న ఆత్మీయతను మనీషా లక్ష్మీ మదన్‌లాల్ చాటుకున్నారని స్థానికులు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామిగా నిలవడం అభినందనీయమని పలువురు అన్నారు.ఈ పర్యటనలో మాజీ జడ్పీటీసీ సభ్యులు వాంకూరోత్ జగన్ నాయక్, మండల నాయకులు డొంకెన రవీందర్, తాత వెంకన్న, రవీందర్ రెడ్డి, కొత్తతండా సర్పంచ్ ధారావత్ మంగీలాల్, సూర్యతండా మాజీ సర్పంచ్ జరుపుల హచ్చు, కిలారి వెంకటేశ్వర్లు, మండల యువ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, జడల కళ్యాణ్, మూతి కోటేశ్వరరావు, గుగులోత్ జుంకీలాల్, ధారావత్ వికాస్, భూక్య మధు, పొక్కిలి యుగంధర్, గంగారబోయిన మురళి, రాజేష్ నాయక్, పలిక వీరస్వామి, కోటి, పొడుగు హరీష్, చింతల సంపత్, దానబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ నూతన చైర్మన్లు,
## పాలకవర్గ సభ్యులకు అభినందించిన

కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తంద్ర విశాల శ్రావణ్ రెడ్డి అభినందనలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్ నియోజకవర్గం: షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ( పిఏసిఎస్ -- సింగిల్ విండో) నూతన చైర్మన్లు, పాలకవర్గ సభ్యులుగా నియమితులైన ప్రతి ఒక్కరికీ మాజీ జెడ్పీటీసీ తంద్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక



అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.రైతులకు ప్రభుత్వం అందించే రుణాలు, విత్తనాలు, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా పీఏసీఎస్‌లు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి నూతన చైర్మన్లు, సభ్యులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆకాంక్షించారు."పీఏసీఎస్‌లు కేవలం సహకార సంఘాలు మాత్రమే కాదు.. రైతుల ఆర్థిక అభివృద్ధికి బలమైన వేదికలు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు రైతుల పక్షాన నిలిచి, ప్రతి రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలి" అని తంద్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి, రైతుల ఆర్థిక ప్రగతికి సహకార వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు, సభ్యులు తమ పదవులకు వన్నెతెచ్చే విధంగా పనిచేసి, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి వారందరికీ తంద్ర విశాల శ్రావణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## కల సాకారం అయినా వేళ గ్రామస్థుల ఆనంద హేళ

వీర్లపల్లి, అంతిరెడ్డి గూడ లో పోశమ్మ గుడులకు సీసీ రోడ్ల పనులు ప్రారంభం

5 లక్షల స్వంత నిధులతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేయూత

వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు అధ్యర్యంలో అభివృద్ధి పనులు

హర్షం వ్యక్తం చేస్తున్న వీర్లపల్లి, అంతిరెడ్డి గూడ గ్రామ ప్రజలు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం వీర్లపల్లి, అంతిరెడ్డి గూడ గ్రామ శివారులో గల పోశమ్మ గుడులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన స్వంత నిధులు 5 లక్షలతో సీసీ రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు స్వీకారం చేపట్టారు. ఇన్నో ఏండ్లు గా స్థానికంగా ఉన్న పోశమ్మ గుడులు అభివృద్ధి కి నోచుకోకుండా వెనుకపడ్డాయి. ఈ సందర్బంగా వీర్లపల్లి మరియు అంతిరెడ్డి గూడ గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు.ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా,తన సొంత నిధులతో అభివృద్ధి కి ముందడుగు వేశారు. స్థానిక వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు కోరిక మేరకు 5 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేపట్టారు. సర్పంచ్ చిందం పాండు సీసీ రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులు ముందుండి పర్యవేక్షిస్తూ పనులను చేపడుతున్నారు.తమ సమస్యను విని సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేపడుతున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు గ్రామ క్షేమం కొరకు ఎల్లప్పుడూ అహర్నిశలు కృషి చేస్తున్న సర్పంచ్ చిందం పాండు గారిని ఇరు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం లో వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రఫ్ అలీకి రూ.2 లక్షల ఎల్ఓసి
## అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్ )జిల్లెడ్ చౌదరి గూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన ఆశ్రఫ్ అలీ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.ఈ విషయాని వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని,బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయల (రూ.2,00,000/-)ఎల్ఓసి మంజూరు చేయించారు.ఈ సందర్భంగా పెద్ద ఎల్కిచర్ల గ్రామంలోని బాధితుడి నివాసానికి వెళ్లిన స్థానిక నాయకులు,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు పంపిన ఎల్ఓసి పత్రాన్ని ఆశ్రఫ్ అలీ కుటుంబ సభ్యులకు అందజేశారు.తమకు అత్యవసర సమయంలో ఇంతటి పెద్ద ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనక సోని శేఖర్, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు,మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,మాజీ సర్పంచ్ సయ్యద్ గౌస్,ఉప సర్పంచ్ బాలరాజ్ పాల్గొన్నారు.వార్డు మెంబర్లు మరియు బీఆర్ఎస్ నాయకులు నాజీలిన్ రియాజ్, గంగ నరేష్,ముంతాజ్ అలీ, బోలా రాజు,కె.అరవింద్ రెడ్డి,సి.నాగయ్య,శేఖర్,నవీన్ పటేల్,ఎండీ.లైక్ భాయ్,కార్తీక్, హైమద్,హాజర్,జాహిర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
## వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక

బొల్లు సోమిరెడ్డి... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా బొల్లు సోమిరెడ్డిని నియమిస్తూ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం నియామక పత్రాన్ని వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు సోమిరెడ్డికి అందించి ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం, తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చుటకు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం బొల్లు సోమిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సాధనలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ కోసం తన వంతుగా కృషి చేసినందుకుగాను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నుండి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు తెలంగాణ ఫోరం ఉద్యమకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు ఉద్యమకారుల తరఫున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఉద్యమకారులకు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందనీ ఉద్యమ సమయంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి తగిన న్యాయం జరిగేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ నియామకంలో ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, అడ్వకేట్ నందగిరి రజినీకాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గుర్రై వలస కూలీ మహిళా మృతి..
## విష పాముల బెడదతో వరుస ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు..

రెండు రోజుల తేడాతో సరైన వైద్యం అందక ఇద్దరు మహిళలు మృతి...



లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్..రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని లూర్ద్ నగర్లో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చిన్న ఉమ్మెంత్యాల గ్రామ శివారులోని పోతి రెడ్డి శివారెడ్డి కౌలు పొలంలో వ్యవ సాయ కూలి పనులు చేస్తుండగా రక్త పెంజర పాము కాటుకు గుర్రై ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందక ప్రయాణ మార్ధమలోనే మరణించింది ఓ వలస కూలీ మహిళా ..అసలు వివరాలలోని వెళ్ళితే కర్నూలు జిల్లా పత్తి కొండ మండలం పులికారేడు గ్రామం నుండి గత వారం రోజుల కిందట పోతిరెడ్డి శివారెడ్డి దగ్గర వ్యవ సాయ కూలి పనులు చేయటానికి వచ్చారు అయితే వారు ఎప్పటి లాగే నిన్న ఉదయం పోటీ రెడ్డి శివారెడ్డి కౌలు పొలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తూ రక్త పుంజర పాము గొర్రెల శాంతమ్మ కుడికాలు మడిమపై బలంగా కాటు వేయడంతో తీవ్ర రక్త స్రావం కావటంతో ఆమె సహచరులు సమీత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తాత్కాలిక వ్యాక్సిన్ వేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం షాద్ నగర్ పెద్ద ఆసుపత్రికి తరలించారు అక్కడ ఆమెను పరీక్షించిన డాక్టర్లు చాలా లేటుగా వచ్చారు మార్గ మధ్యలోనే ప్రాణం పోయిందని డాక్టర్లు ధృవీకరించారు పొట్ట కూటి కోసం వచ్చిన వలస కూలీ ప్రాణాలు కోల్పోవటం అందరినీ చాలా బాధకు గురి చేస్తుంది బాధిత కుటుంబానికి దాతలు ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలని వారు అర్జిస్తున్నారు..

## ఘనంగా కౌన్సిలర్ ఎనుమల రమేష్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య సందడిగా బర్త్‌డే వేడుకలు




లోకల్ గైడ్ ఆమనగల్లుఆగస్టు 8 రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ఎనుమల రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రమేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.జన్మదిన వేడుకల సందర్భంగా రమేష్‌ను పలువురు నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. రమేష్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానుల సందడితో జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఆంజనేయులు, జగన్, ఎంగలి రఘు, ఖలీల్, సైదులు, జంతుక కిరణ్, భాస్కర్, గోపి, వెంకటయ్య, ప్రసాద్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శివలింగం జన్మదిన వేడుకలు ఘనంగా

కస్తూరి పాఠశాలలో విద్యార్థుల మధ్య పత్య నాయక్ బర్త్‌డే వేడుకలు.. మొక్కలు నాటిన చైర్మన్



లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 8 ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమనగల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఇరువురికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.విద్యార్థుల మధ్య చైర్మన్ పత్య నాయక్ జన్మదిన వేడుకలుమున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్ తన జన్మదినాన్ని కస్తూరి పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారితో ఆత్మీయంగా గడిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధితో పాటు విద్య, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తనవంతు కృషి చేస్తానని పత్య నాయక్ తెలిపారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో, యువతలో అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.శివలింగానికి శుభాకాంక్షలుఅదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం జన్మదిన వేడుకలను కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శివలింగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, హలీం, వెంకటయ్య, పూసల సత్యం, రాజుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పత్య నాయక్, అవ్వారి శివలింగంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కొందుర్గు పీఏసీఎస్ డైరెక్టర్‌గా పద్మారం కావలి వెంకటేష్ నియామకం.



లోకల్ గైడ్. : కొందుర్గు: కొందుర్గు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) డైరెక్టర్‌గా పద్మారం కావలి వెంకటేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కావలి వెంకటేష్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పీఏసీఎస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా ప్రజల్లో మమేకమై రైతులకు సేవ చేసే అవకాశం తనకు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, రైతుల సమస్యలు, వారి కష్టాలు తనకు బాగా తెలుసని పేర్కొన్నారు.రైతులకు కేవలం రుణాలు అందించడం మాత్రమే కాకుండా ప్రభుత్వం ద్వారా అందే అన్ని రకాల వ్యవసాయ సౌకర్యాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. రైతుల పట్ల ఎలాంటి పక్షపాతం లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తానని స్పష్టం చేశారు.ప్రజలకు, రైతులకు సేవ చేసే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని కావలి వెంకటేష్ అన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు పోతరాజు వేషధారణలో విద్యార్థుల సందడి



తుర్కపల్లి, ఆగస్టు 08: లోకల్ గైడ్ :తుర్కపల్లి మండల కేంద్రంలో నీ అక్షర అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో శనివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో అలరించడంతో పాటు పోతరాజు వేషధారణలో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో బోనాల ఉత్సవాలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ జంగిటి శ్రీనివాస్, డైరెక్టర్లు సంతోష్ కుమార్, బింగి క్రిష్ణ, ఉపాధ్యాయినులు సంతోషి, రాధ, రామలీల, లత, ఉష శ్రీ, శ్రావణి, సంగీత, సుప్రియ, శిరీషతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బడిలో బోనాల సందడి!

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థులు

పోతురాజుల విన్యాసాలతో అలరించిన చిన్నారులు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, ఆగస్టు 8 : గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లోని నియో శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, కరస్పాండెంట్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు పసుపు, కుంకుమ, నైవేద్యాలతో బోనం సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ పండుగల విశిష్టత, బోనాల పండుగ ప్రాశస్త్యాన్ని విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. సంప్రదాయ వేషధారణలో పోతురాజులుగా విద్యార్థులు చేసిన విన్యాసాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి విందులో పాల్గొని బోనాల వేడుకలను ముగించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పెన్షన్ పథకాన్ని



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 (లోకల్ గైడ్) సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పెన్షన్ పథకాన్ని నిరుపేదలైనటువంటి అర్హులైనటువంటి వారు ఆగస్టు (15) నుండి పెన్షన్లు ఇచ్చేందుకుగాను శ్రేష్ఠ వార్డులో అర్హులైనవారి ఇంటికి ప్రత్యేకంగా వెళ్లి ఫార్మ్స్ నింపుతున్న మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు మున్సిపల్ సిబ్బంది.నోట్: పెన్షన్ కు అర్హులు ఎవరెవరు అంటే వితంతులు,ఒంటరి మహిళలు , వికలాంగులు పుట్టుకతో అంగవైకల్యం కలిగినవారు, గీతా కార్మికులు, నేత కార్మికులు మాత్రమే అర్హులు. వృద్దులకు మాత్రం తర్వాత ఇవ్వబడును దయచేసి ప్రజలు గమనించగలరు.

## శ్రీవాణి జూనియర్ డిగ్రీ పిజి కళాశాల సుల్తానాబాద్ లో ఘనంగా బోనాలు, గోరింటాకు సంబరాలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 08 (లోకల్ గైడ్) సుల్తానాబాద్‌లోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పిజి కళాశాలలో బోనాలుగోరింటాకు సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంబరాల్లో విద్యార్థినులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థినులు రంగురంగుల దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి తీసుకువచ్చారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు జానపద నృత్యాలు, పాటలతో అలరించారు.గోరింటాకు సంబరాల్లో భాగంగా విద్యార్థినులు ఒకరి చేతికి ఒకరు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. వివిధ రకాల డిజైన్లతో చేతులను అలంకరించుకుని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శశాంక సార్ మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం చాలా ముఖ్యమని అన్నారు. ఇటువంటి వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారికమలాకర్ ,బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఆరేళ్ల కె హారిణి సంక్షిప్త గళంలో అన్నమయ్యను గురువుగా స్మరించుకుంటూ సంగీత అరంగేట్రం.



కుత్బుల్లాపూర్ ఆగస్టు 08 (నవభూమి ప్రతినిధి)సారంగి మ్యూజిక్ అకాడమీ అధ్యక్షురాలు, కే సుప్రియ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూర్ణిమ మహోత్సవంలో, చిన్ని చిన్ని మధురమైన గళాల గాత్ర ప్రదర్శనలు ప్రముఖుల ప్రశంసలను పొంది ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇందులో భాగంగా ఒకఆరేళ్ల వయసు చిన్నారి చేతిలో తాళం, పెదవులపై అన్నమయ్య కీర్తన... వేదికపై తన మధుర స్వరంతో ఆధ్యాత్మిక భావాన్ని పలికించిన చిన్నారి కే హారిణి సంక్షిప్త, "శరనంటిమి ఆతని" అనే సంకీర్తనా గానం అందరి హృదయాలను గెల్చుకుంది. సంగీత ప్రపంచంలోకి తొలి అడుగు వేస్తున్న ఈ చిన్నారి వయసు ఆరేళ్ళే కానీ ఆమె ఆలపించిన కీర్తన వెనక ఉన్న సందేశం మాత్రం ఎంతో పెద్దది కావటమే కాక గురుభక్తికి అంకితం చేసిన ఓ మధుర నివాళిగా కూడా నిలిచింది. గురువు అంటే కేవలం విద్య నేర్పించే వ్యక్తి కాదని జీవితానికి దిశానిర్దేశం చేసే మహనీయులని భావించే సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించాలని ఆలోచనకు, హారిణి అరంగేట్రం ప్రతీకగా మారింది. ఆమె పలికించిన ప్రతిస్వరం సభలోని ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆ చిన్నారి వేదికపై చూపిన ఆత్మవిశ్వాసం అందరిని ఆశ్చర్యపరిచింది. సంగీతంపై ఆమెకున్న ఆసక్తి, గురువుల నుంచి పొందుతున్న శిక్షణ, కుటుంబం అందిస్తున్న ప్రోత్సాహం కలగలిసి ఈ తొలి ప్రదర్శనను మరపురాని ఘట్టంగా మార్చాయి. హారిణి భవిష్యత్తులో సంగీత రంగంలో మరింత ఉన్నతంగా ఎదగాలని సభాముఖంగా పెద్దలు ఆకాంక్షించారు."రేపటి తరాలు గురువు విలువ తెలుసుకోవాలి, అంటూ గురు పూర్ణిమ వేడుకలను ఎందుకు ప్రారంభించారనే విషయాన్ని సారంగి మ్యూజిక్ అకాడమీ అధ్యక్షురాలు కె సుప్రియ చక్రవర్తి వివరిస్తూ తన విద్యార్థులను తన పిల్లలుగా భావిస్తూ, "రాబోయే తరాల్లో నా శిష్యులు కూడా జీవితంలో ఒక గురువు యొక్క ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకోవాలి, గురువులకు ఎలా గౌరవించాలి, వారి పట్ల ఎంత కృతజ్ఞతా భావంతో ఉండాలి అనే విషయాలను చిన్నతనం నుండే నేర్చుకోవాలి. గురువుల పట్ల సేవా మరియు అంకిత భావం, ఈ తరం వారికి తెలియాలి. ఆ ఆలోచనతోనే గురుపూర్ణిమ వేడుకలను ప్రారంభించాను. ఇది ఒక చిన్న ప్రయత్నంతో మొదలైన యజ్ఞం", అని ఆమె తెలిపారు.ఈ గురుపూజ మహోత్సవంలో భాగంగా, సుప్రియ చక్రవర్తి గారు, ఆమె వివిధ రంగాల గురువులను ఆహ్వానించి, వారికి బిరుదు సత్కారాలు సమర్పించుకుంటూ, ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.వివిధ కళారంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న కళాకారులలో ముందుగా సంగీత రంగం నుండి "సుమధుర స్వరరాగమయి" అనే బిరుదు పురస్కారంతో అరవపల్లి శ్రీదేవి ని "స్వరరాగ సంకీర్తనానిధి" అను బిరుదుతో మంథా శ్రీనివాస్ ని. వాయిద్య రంగం నుండి "ధనుర్వీణా కళానిధి" అను బిరుదుతో కల్మనూర్ శ్రీనివాసాచార్య ని. నాట్య రంగం (కూచిపూడి) నుండి "నృత్య కళాశిరోమణి" అనే బిరుదుతో ఎస్ టి పి లక్ష్మీస్వరూప ని నాటక రంగం నుండి"రంగస్థలం కిరీటి" అను బిరుదుతో శ్రీ ఎన్ దీనబంధవాచారి ని సత్కరించారు.ఇలా మన జీవితాన్ని తీర్చిదిద్దిన చేతులకు కృతజ్ఞత చెప్పే సంస్కారం రేపటి తరాలకు చేరాలి అన్న సంకల్పంతో ప్రారంభమైన సారంగి మ్యూజిక్ అకాడమీ గురుపూజ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పి విజయబాబు విశిష్ట అతిథిగా జి వసుంధర , సభాధ్యక్షులుగా లంక లక్ష్మీనారాయణ ఆత్మీయ అతిథులుగా కుసుమ భోగరాజు , జి సుధీర్ స్వాతి భాగుతుల చేతుల మీదుగా సభ నిర్వహణఅలానే "సుమధుర సుస్వరాల రాగ మంజరి" అను సంకీర్తన గానం సుప్రియ చక్రవర్తి వారి శిష్య బృందాన్ని వాద్య సహకారం అందించిన మృదంగ విద్వాన్ సుసర్ల శర్మ , వయోలిన్ విద్వాన్ కల్మనూర్ శ్రీనివాసాచార్య, కీబోర్డ్ విద్వాన్ రాజేశ్వరరావు తబలా విద్వాన్ ఎస్ జగన్ దత్తు రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## నీళ్లపై నిరంజన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి.

ఆగస్టు 1నుంచే మోటర్లు నడుస్తున్నాయి.

**వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి..వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.**



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 8:వ్యవసాయ రంగానికి సాగునీటి విడుదలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక లిఖిత పూర్వక ప్రకటన విడుదల చేశారు.ఎమ్మెల్యే ప్రకటన సారాంశం ఇలా ఉంది. ఆగస్టు 7న కాలువలకు నీళ్లు విడుదలయ్యాయని తెలిపారు. మూడు పంపులతో 2,400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందన్నారు. మోటర్లు ఆన్ చేయలేదని ఏ ఆధారంతో మాట్లాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. రైతులకు నీళు ఇవ్వడం లేదని, కృష్ణాలో వరదలు వస్తున్నా, ప్రభుత్వం నీటిని వినియోగించుకోవడం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తే బట్ట కాల్చి మీద వేయడం తప్ప అందులో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. నీటి పారుదల వ్యవస్థలో, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండానే ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడడం అవివేకం కాదా అన్నారు.

### --- ఆగస్ట్ 1 నుంచి ఎం జీ ఎల్ ఐ లిఫ్ట్--1 నుంచి నీరు విడుదల ...

ఎంజీకే ఎల్ ఐ లిఫ్ట్--1 పంపుల ద్వారా ఆగస్ట్ 1 నుంచే నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయన్నారు . ఇప్పటి వరకు శ్రీశైలం నుంచి 2.7 టీ ఎంసీ ల నీటిని ఎత్తిపోశాం అని ఆయన వెల్లడించారు




. ఎల్లూరు రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 0.355 టీ ఎంసీలు లు కాగా ప్రస్తుతం 0.34 టీ ఎంసీల నీరు ఉందని ఆయన గుర్తు చేశారు .

### ----- సింగోటం రిజర్వాయర్ ..

సింగోటం రిజర్వాయర్ నీటి సామర్థ్యం 0.55 టీ ఎంసీలకు గాను ప్రస్తుతం 0.40 టీ ఎంసీల నీరు ఉందన్నారు.వాస్తవాలను తెలుసుకోకుండా మోటర్లు ఆన్ చేయలేదని ఏ లెక్క ఆధారంగా చెప్పారని ఆయన ప్రశ్నించారు. ఆగస్ట్ 1 నుంచి లిఫ్ట్-2 ద్వారా నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. అదే విధంగా జొన్నలబొగడ రిజర్వాయర్ సామర్థ్యం 2.14 టీ ఎంసీలు కాగా, ఆగస్ట్ 7నాటికి నీటి మట్టం 404.80 మీటర్లని, ఎఫ్ ఆర్ ఎల్ 407.00 మీటర్లన్నారు. ప్రస్తుత నీటి నిల్వ 1.753. టీ ఎంసీలన్నారు. మూడు పంపుల ద్వారా ఇన్‌ఫ్లో 2,400 క్యూసెక్కులు కాగా అవుట్‌ఫ్లో: 2,100 క్యూసెక్కులని మూడు పంపులు పనిచేస్తున్నాయని, ఆ నీటిని ఎత్తిపోస్తున్నా నీరు రిజర్వాయర్‌లోకి వస్తోందన్నారు . 29 ప్యాకేజ్ కల్వకుర్తి ఎడమ కాలువ ద్వారా 2,100 క్యూసెక్కుల నీరు బయటకు విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు .గుడిపల్లిగట్టు రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 0.62 టీ ఎంసీలు కాగా, ప్రస్తుతం 0.42 టీ ఎంసీ ల నీరు ఉందన్నారు.ఆగస్ట్ 7 న అన్ని కాలువలకు సాగునీటిని విడుదల చేశామని ఆయన స్పష్టం చేశారు. గుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేట్లు ఎత్తి సాగునీటిని కాలువలకు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. వాస్తవాలు కళ్లముందు ఉండగా, "మోటర్లు ఆన్ చేయలేదు నీళ్లు ఇవ్వడం లేదు" అని చెప్పడం సిగ్గుచేటు కాదన్నారు. ఒక సిపాయి లాగా మాట్లాడే ముందు వాస్తవాలను తెలుసుకొని ఉంటే బాగుండేదని ఆయన చమత్కరించారు.

### ---- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తోంది...

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం కోసం కాదని, రైతు సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తోందన్నారు. ఏదో ఒక పని చేసినట్టు చూపించడానికి షో పుటప్ కార్యక్రమాలు చేయడం మాకు అలవాటు లేదన్నారు.నీటి గురించి మీరు నీతులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందన్నారు. రైతుల ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఎవరి దగ్గర నీతులు నేర్చుకోవాల్సిన పరిస్థితి లేదని తెలిపారు .ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు ఆలోచించాలి ఇందులో ఏదైనా తేడా ఉందనిపిస్తే మేము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎంతో చిత్తశుద్ధితో రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు అహర్నిశలు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు

# తెలంగాణ నీటి హక్కులను తాకట్టు పెట్టొద్దు.. జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలి

జీఆర్ఎంబీ సమావేశానికి హాజరైతే తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టినట్లే: పోచబోయిన శ్రీహరి యాదవ్



సిద్దిపేట, ఆగస్టు 8(లోకల్ గైడ్): తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండాలో తెలంగాణకు సంబంధించిన ఏడు ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాలను చేర్చడంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంపు కార్యాలయంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, మేడికాయల వెంకటేశం, కీసర పాపయ్య తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. గోదావరి నదీ చరిత్రలో ఇప్పటివరకు లేని విధంగా ఇప్పటికే పొందిన అనుమతులకు సంబంధించిన అంశాలను జీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో చేర్చడం ఆందోళనకరమన్నారు. ఇది తెలంగాణ హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. తెలంగాణకు కేటాయించిన నీటి వాటా, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని కోరారు. తెలంగాణకు ఉపయోగపడే ఏడు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు జీఆర్ఎంబీ ఎజెండాలోకి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. "ఎత్తిపోతల పథకాలే తెలంగాణకు జీవనాడి" తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారానే రాష్ట్రానికి నీటి భద్రత సాధ్యమవుతుందని శ్రీహరి యాదవ్ అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. నీటి వాటా, సాగునీరు, తాగునీటి విషయంలో ఎలాంటి రాజీకి తావివ్వకూడదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే ఇతర రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఎజెండా నుంచి తొలగించిన తర్వాతే సమావేశానికి వెళ్లాలిజీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో ఉన్న తెలంగాణకు సంబంధించిన ఏడు ప్రాజెక్టుల అనుమతుల రద్దు అంశాలను ముందుగా తొలగించాలని శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధమైన అంశాలను ఎజెండాలో ఉంచి సమావేశానికి హాజరు కావడం సరికాదన్నారు. "ముందుగా ఏడు ప్రాజెక్టుల రద్దు అంశాలను ఎజెండా నుంచి తొలగించాలి. లేకపోతే తెలంగాణ ప్రభుత్వం జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలి. తెలంగాణ హక్కులు, నీటి వాటా విషయంలో ఎలాంటి రాజీకి తావివ్వకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, మేడికాయల వెంకటేశం, కీసర పాపయ్య, రేగుల దేవయ్య, సతీష్ రామచంద్ర, రమేష్, బెజ్జంకి బిక్షపతి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామస్మరణతో మార్మోగిన సుల్తానాబాద్

శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీరామ హృదయ కలశానికి ఘన స్వాగతం

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన ఇంటింటికీ శ్రీరామ హృదయ కలశం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 09 (లోకల్ గైడ్) పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామివారి దివ్య సంకల్పంతో, ముచ్చింతల్‌లోని శ్రీరామానుజ సహస్రాబ్ది సమతా విగ్రహ క్షేత్రం నుంచి పంపిన శ్రీరామ హృదయ కలశానికి సుల్తానాబాద్‌లో భక్తిశ్రద్ధలతో ఘన స్వాగతం లభించింది. సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయం నుంచి గ్రంథాలయం, పాత జెండా చౌరస్తా, శివాలయం, మున్సిపల్ కార్యాలయ చౌరస్తా మీదుగా శ్రీరామ హృదయ కలశంతో నగర సంకీర్తన నిర్వహించారు. భక్తుల శ్రీరామ నామస్మరణ, భజనలు, భక్తి పాటలతో సుల్తానాబాద్ వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. అనంతరం శ్రీరామ హృదయ కలశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లగా మహిళలు, భక్తులు "శ్రీరామ శ్రీరామ" అంటూ ఐదుసార్లు శ్రీరామ నామాన్ని జపించి బియ్యం గింజలను కలశంలో సమర్పించారు. కుటుంబ క్షేమం, సమాజ శాంతి, ప్రజల సౌభాగ్యం, ప్రకృతి వైపరీత్యాల నివారణ



కోసం చిన్న జీయర్ స్వామివారు చేపట్టిన ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి సుల్తానాబాద్ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆధ్యాత్మిక చైతన్యానికి శ్రీరామ హృదయ కలశంఈ సందర్భంగా కన్వీనర్ సాదుల సుగుణాకర్, సునీత మాట్లాడుతూ శ్రీరామ హృదయ కలశ నగర సంకీర్తనతో పాటు ఇంటింటా ఆధ్యాత్మిక సంఘాల ఏర్పాటు, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు సమర్పించిన బియ్యం గింజలతో కూడిన శ్రీరామ హృదయ కలశాలను చిన్న జీయర్ స్వామివారు స్వయంగా శ్రీరామచంద్రునికి అభిషేకం చేయనున్నారని తెలిపారు. అలాగే భక్తుల కోరికలు, ప్రార్థనలను శ్రీరాముని సన్నిధిలో సమర్పించి, అందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి, సుభిక్షాలు కలగాలని ప్రార్థనలు నిర్వహించనున్నట్లు సుగుణాకర్ వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములై శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా ప్రతినిధులు జువ్వాడి భాస్కరరావు, సుజాత,రాజు, అర్చకులు వినయ్ త్రిపాఠి, బిట్టు, కొల్లూరి జనార్ధన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, వోల్లాల రాజు, తిరుపతి రెడ్డి, భగవాన్, బండి రాము,ఎరవెల్లి శైలజ, బూరుగు సత్యం,పవన్, సురేష్ తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# అనూష్టన్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఆషాఢం బోనాల వేడుకలు



చిన్ననాటి నుంచే పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలి: ప్రిన్సిపాల్ సునయన

సిద్దిపేట, ఆగస్టు 8(లోకల్ గైడ్): సిద్దిపేటలోని అనూష్టన్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఆషాఢం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొని బోనాల పండుగ ప్రత్యేకతను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఓ.ఆర్. సునయన మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేస్తే వారు భవిష్యత్‌లో ఏ దేశానికి వెళ్లినా మన సంస్కృతి గురించి గర్వంగా చెప్పగలుగుతారని పేర్కొన్నారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. సంప్రదాయాలను కాపాడుతూ, వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఓ.ఆర్. సునయన, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఐపీఎస్ విద్యార్థి సత్తా... స్టాండింగ్ లాంగ్‌జంప్‌లో మోహన్ష్‌రావుకు కాంస్యం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధిఆగస్టు 08 లోకల్ గైడ్ :రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి జె. మోహన్ష్‌రావు ప్రతిభ చాటాడు. హనుమకొండలో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-6 బాలుర స్టాండింగ్ లాంగ్‌జంప్ విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి మోహన్ష్‌రావు పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన మోహన్ష్‌రావును పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, సాధనతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మోహన్ష్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ష్‌రావుకు శిక్షణ అందించిన కోచ్ సత్యనారాయణను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యార్థి విజయానికి కృషి చేసిన కోచ్ సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీ లు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపై ఎగరాలి ఘనంగా కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ



నారాయణపేట ఆగష్టు 8:స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈ నెల 10 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో కోరారు. దేశమంతటా ఒకే పండుగ ప్రతి ఇంటిపై ఎగ రాలి మువ్వన్నెల జెండా అని పిలుపు ఇచ్చారు. బంధువులు,పొరుగువారితో ఎగురవేయించి దేశ భక్తిని,మన ఐకమత్యాన్ని మువ్వన్నెల జెండా సాక్షిగా చాటాలని కోరారు. జాతీయ జెండా ఎగుర వేసి సెల్ఫీ దిగి హర్ ఘర్ తిరం గా.కామ్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సీనియర్ నేత నర్సింహారెడ్డి మృతి అఖిల పక్షాల దిగ్ర్భాంతి ప్రగాఢ సంతాపం



నారాయణపేట ఆగస్టు 8:ఉమ్మడి మక్తల్ నియోజక వర్గం సీనియర్ రాజకీయ నేత మాగనూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాగనూ రుకు వెళ్లి నరసింహారెడ్డి భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారికి ధైర్యంచెప్పారు. నర్సింహారెడ్డి ఉమ్మడి మక్తల్ నియోజ క వర్గంలో మాజీ మంత్రి ఎల్కోటి ఎల్లారెడ్డి ప్రియ శిష్యునిగా ఉంటూ జిల్లా పరిషత్ సభ్యునిగా పని చేశారు. ఏ కష్టం వచ్చిన నేను ఉన్నానంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ జన నాయకునిగా అందరి మనసుదోచుకున్నారు. అన్ని పార్టీల నాయకులతో సంబంధాలు నేర్పుతూ అందరి వాడుగా ఎదిగా రు. అంత్య క్రియలకు బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకు లు కొండయ్య,బి ఆర్ ఎస్ నాయకులు ఆశిరెడ్డి, ఉమ్మడి నియోజక వర్గం లోనిమక్తల్,మాగనూర్, నర్వ,ఉట్కూర్ మండలా ల నుంచి నాయకులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొనీ అంతిమ వీడ్కోలు పలికారు.

# కోటకొండలోపండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠా పన కోసం భూమి పూజ

అందరి వాడు పండుగ సాయన్న...వక్తలు



నారాయణపేట ఆగస్టు 8:నారాయణ పేట జిల్లా మండలం కోటకొండ గ్రామంలో మత్స్యకార సంఘం గ్రామ అధ్యక్షులు ఎదురింటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద చెరువు దగ్గర బహుజన నాయకు డు పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాటు కోసం శనివారం భూమి పూజనిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థులు మాట్లాడుతూ పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంత ర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగినవాదన్నారు. పండుగ సాయన్న 1860 నుండి 1900 వరకు జీవించి. 35- 38 ఏళ్ల వయసులో చంప బడినాడనీ, దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధి కారుల, సంపన్నుల ఆస్తు లను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి పంచి పెట్టీ ప్రజల మనిషిగా ఎదిగాడన్నారు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడన్నారు. కానీ ఆధిప త్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు, భూస్వాము లు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించా రన్నారు. పండుగ సాయన్న కథను నేటికీ వింటుం టుంటామని ఆయన అంద రికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి విగ్రహాలు ప్రతి ఊరిలో ఉండాలన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు ఎదురెంటీ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ వెంకట్రామ్ గౌడ్,ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేపురి రాములు, బీజేపీ మాజీ ఎంపీటీసీ కెంచే శ్రీనివాసు లు, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభంజన్ రావు, ఎడ్ల రాజు, వార్డ్ మెంబర్స్ కావలి నరసింహులు, పేరపల్ల రఫీ, భగవాన్ శంకర్, పండుగ ఆయన్నా అభిమానులు చుక్క గోవిందు, కావాలి వెంకటేష్,చర్లపల్లి ఆంజనేయులు ఎడ్ల కుర్మయ్య పెద్ద ఎత్తున యువకులు ప్రజలు పాల్గొన్నారు .

# నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట ఆగస్టు 8:నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య తెలిపారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహ నాల తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వాహనదారులను గుర్తించి జరిమానాలు విధించారు. అలాగే వెంటనే నెంబర్ పెట్లు వేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహ నానికి నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నెంబ ర్ ప్లేట్ లేకుండా వాహనా లు నడపడం వల్ల వాహ నాన్ని గుర్తించడం కష్టమ వడంతో పాటు, నేరాలు జరిగిన సందర్భాల్లో దర్యా ప్తుకు కూడా ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంద న్నారు. వాహనదారులు తమ వాహనాలకు ప్రామా ణికమైన నెంబర్ ప్లేట్లను తప్పనిసరిగా అమర్చుకో వాలని సూచించారు. నెంబర్ ప్లేట్‌ను వక్రీకరిం చడం, అక్షరాలు లేదా అం కెలను స్పష్టంగా కనిపించ కుండా చేయడం, నెంబర్ ప్లేట్ స్థానంలో ఇతర రకాల ప్లేట్లు ఉపయోగించడం వంటి నిబంధనల ఉల్లంఘ నలను సహించబోమని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబం ధనలు ప్రజల భద్రత కోస మేరూపొందించబడ్డాయని అన్నారు. ప్రతి వాహన దారుడు బాధ్యతగా వ్యవ హరించి నిబంధనలను పాటించాలని సూచించా రు. వాహనం నడిపే సమ యంలో డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు చెల్లు బాటులో ఉండేలా చూసు కోవాలని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, కార్లు ఇతర నాలు గు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచిం చారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లం ఘించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగించే అవకాశం ఉందని ఎస్ఐ కృష్ణ చైతన్య పేర్కొ న్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీ సులకు సహకరించాలని, సురక్షితమైన ప్రయాణానికి బాధ్యతాయుతమైన వాహ నదారులుగా వ్యవహరించా లని ఆయన కోరారు.

# నిరంజన్ రెడ్డిని విమర్శించే నైతికత మేఘారెడ్డికి ఎక్కడిది .!? కె.ఎల్.ఐ పంపుల ప్రారంభం బి. ఆర్.ఎస్ విజయం. ఆంధ్రా ప్రయోజనాలు కాపాడడం కోసం రేవంత్ ఆరాటం.



వనపర్తి లోకలం గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 8: కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగమైన ఎల్లూరు,జొన్నల భోగడ,గుడిపల్లి రిజర్వాయర్ల నుంచి సాగు జలాలు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ లు డిమాండ్ చేశారు. శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి అవగాహన రాహిత్యంతో ప్రకటనలు విడుదల చేస్తూ ప్రజలలో చులకన అవుతున్నారని వారు ఆరోపించారు. నిరంజన్ రెడ్డి కి ప్రాజెక్టుల ,సాగు జలాల మీద అవగాహన లేదని ఎమ్మెల్యే మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కె.సి.ఆర్, నిరంతరం రైతుల సంక్షేమం కోసం జూరాల ప్రాజెక్టులో నీటి లభ్యతను ముందే పసిగట్టి రియర్వాయర్లు నింపి పంటలు పండించి సస్యశామలం చేశారన్నారు . కానీ , నేటి ప్రభుత్వం ఆంధ్రా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం ఉన్న సాగు జలాలు వినియోగించుకోవడంలో దారుణంగా విఫలమైందన్నారు. మహారాష్ట్ర,, కర్ణాటక నుంచి జూరాల ప్రాజెక్టుకు 2లక్షల 30వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని, వరద నీటిని సద్వినియోగం చేసుకొని రిజర్వాయర్స్ నింపి వర్షాకాలం,యాసంగి పంటలకు సాగు నీళ్లు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నార్లపూర్ రిజర్వాయర్ ముట్టడి చేస్తామని హెచ్చరించిన తర్వాత ఎల్లూరు, జొన్నల భోగడ గుడిపల్లి రిజర్వాయర్ లలో మూడు పంపులు ప్రారంభించామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఎల్.సీ.ఓ పేరిట కె.ఎల్.ఏ నుంచి ఒక పంపు మాత్రమే ప్రారంభించి పంపులు ఆన్ చేశామనడం ప్రభుత్వ అవివేకమన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 11న నార్లాపూర్ ముట్టడిస్తామని హెచ్చరికలు చేసిన తరువాతే కాలువలకు నీళ్ల వదిలారన్నారు. ఇప్పటికీ కూడా గుడిపల్లి రిజర్వాయర్ లో నీళ్లు ఎత్తిపోస్తున్నారని, కానీ కాలువలకు ఈ క్షణం వరకు నీరు వదల్లేదన్నారు .బీఆర్ఎస్ హెచ్చరికల తరువాతనే ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లిలలో మోటార్లు ఆన్ చేశారని వారు చెప్పారు . బీఆర్ఎస్ హెచ్చరికల నేపథ్యంలోనే ప్రభుత్వం పూర్తి స్థాయిలో మోటార్లు ఆన్ చేసిందన్నారు .ఈ సమావేశంలో మాణిక్యం, గంధం. పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, ధర్మశాస్త్ర, మహేశ్వర్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, సయ్యద్. జమీల్, పాండు తదితరులు ఉన్నారు.

# వనపర్తి పట్టణంలో విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియా ..

----- తక్షణమే అత్యవసర వైద్య పారిశుధ్య చర్యలు చేపట్టాలి..

---- తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 8:వనపర్తి పురపాలక పరిధిలోని 33,24 వార్డులలో పారిశుధ్య లోపం కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి తీవ్రమైన సీజనల్ వ్యాధులు విజృంభిస్తు న్నాయని , ప్రజలు ఆసుపత్రుల పాలై తీవ్ర అవస్థలు పడుతున్నారని. టీ జే ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి పురపాలక పరిధిలోని 33వ వార్డు, 24వ వార్డులలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ పర్యటనలో భాగంగా 33వ వార్డులో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న ఒక చిన్నారిని నేరుగా సందర్శించి పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని మురుగుకాల్వల పూడికతీత సరిగ్గా జరగకపోవడం, నిలిచిన మురుగు నీటిలో దోమలు విపరీతంగా పెరిగిపోవడం వల్లే పట్టణంలో జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ తీవ్రమైన పరిస్థితిపై వనపర్తి జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని కింద పేర్కొన్న అత్యవసర చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్, ఫాగింగ్ చర్యలు చేపట్టాలన్నారు . 33వ, 24 వ వార్డులలో పాటు పట్టణంలోని అన్ని 33 వార్డులలో రోజువారిగా ఫారింగ్ , నిల్వ నీటిలో యాంటీ లార్వా పిచికారి ముమ్మరంగా నిర్వహించాలన్నారు . జ్వరాల ఉధృతి ఎక్కువగా ఉన్న వార్డుల్లో తక్షణమే ఉచిత హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయాలన్నారు. వనపర్తి జిల్లా ఆస్పత్రిలో డెంగ్యూ రోగుల కోసం ప్రత్యేక బెడ్లు, ప్లాట్ లెట్స్ తగినంత మందులు నిలువలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం , పురపాలక అధికారులు యుద్ధప్రతిపాదికన స్పందించాలని. బాధితులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఖాదర్ పాషా అధికారులకు. విజ్ఞప్తి చేశారు..

## కేంద్ర ఎన్నికల సంఘం

## మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 08 : కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ చేయడం జరిగిందని కలెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణను చేపట్టి ముసాయిదా జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో 1565 పోలింగ్ కేంద్రాలు కొనసాగుతుండగా, హేతుబద్దీకరణ చేసిన మీదట వాటి సంఖ్య 1591 కి చేరిందని తెలిపారు. ఓటర్ల సంఖ్య, ఇతర అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 28 పోలింగ్ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయాలని, బాన్సువాడ సెగ్మెంట్ పరిధిలోని రెండు పోలింగ్ కేంద్రాలను తొలగించాలని ముసాయిదా జాబితాలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించిన వాటిలో ఆర్మూర్ నియోజకవర్గం 12, బోధన్ లో 9, బాన్సువాడలో 1, నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాలలో 3 చొప్పున ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు పురోగతి గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక

## విద్యార్థులను అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు08(లోకల్ గైడ్ న్యూస్):హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము గౌడ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు విద్యార్థులను సత్కరించి, అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు వెళ్లే విద్యార్థులకు యోగ కిట్లు సమకూర్చి జాతీయస్థాయిలో వారి ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహించాలని డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము గౌడ్ కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి విద్యార్థులు, రాష్ట్రస్థాయికి ఎదగడం ఉపాధ్యాయుల కృషి అని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జి శారదను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు వర్మ,రామచంద్రు, కోటేశ్వర్ పేరెంట్స్ కమిటీ చైర్మెన్ రాజేందర్ కాంగ్రెస్ నాయకులు గంట రాజిరెడ్డి, రవి యాదవ్, డబ్బా శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు దామెర ప్రణీత్, సంపత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కడెం ప్రాజెక్టు ఆయకట్టు పంట సాగునీటి లభ్యతపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేం సాగర్ రావు పాల్గొని అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కడెం ప్రాజెక్టు ఆయకట్టు పంట పొలాలకు సాగునీటిని విడుదల పై చర్చించినట్లు తెలిపారు. వారి ఆదేశానుసారం రైతుల విజ్ఞప్తి మేరకు రేపు కడెం ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు..దండేపల్లి,లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాలకు చెందిన రైతులు పంటల సాగు చేపట్టాలని అన్నారు.రైతులు పండించే ప్రతి ఎకరాకు సాగునీటి అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నీటి వినియోగం,ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలని కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటిని అందించేందుకు అవసరమైన సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎడిఎ సురేఖ,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు,పలువురు ప్రజాప్రతినిధులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా నాయకుడికి పట్టాభిషేకం

## మేకగూడ సింగిల్ విండో చైర్మన్ గా అంబటి ప్రభాకర్



కొత్తూర్ ఆగస్టు 08 (లోకల్ గ్రైడ్) ప్రజా నాయకుడు అంబటి ప్రభాకర్ కు నేడు మేకగూడ నూతన సింగిల్ విండో చైర్మన్ గా పట్టాభిషేకం వరించింది.ఒక సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి,కార్యకర్త స్థాయి నుండి నేడు సింగిల్ విండో చైర్మన్ స్థానాన్ని అధిరోహించే వరకు ఆయన సాగించిన ప్రయాణం ఎందరికో ఆదర్శం.దశాబ్దాల కష్టం, మొక్కవోని ధైర్యం,నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే గుణమే ఆయనను ఈరోజు ప్రజా హృదయాలలో నిలిపాయి.క్షేత్రస్థాయిలో రైతుల కష్టసుఖాలను కళ్లారా చూస్తూ పెరిగిన ప్రభాకర్ కు వ్యవసాయం అంటే ప్రాణం. 90వ దశకంలో రైతులందరూ సంప్రదాయ పంటల వైపు మొగ్గు చూపితే, ఆయన మాత్రం పాత పద్ధతులకు భిన్నంగా, తన వారసత్వంగా వచ్చిన పొలంలో సరికొత్త వంగడాలను సాగు చేసి ఎంతో మంది స్థానిక రైతులకు దిక్సూచిగా నిలిచారు. కాలక్రమేణా ఆర్థికంగా నిలదొక్కుకుని, పిల్లల ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికీ అంబటి ప్రభాకర్ మనసంతా సొంత గ్రామం పైనే ఉండేది.చేతిలో ఎలాంటి పదవి లేకపోయిన ఊరిపై మక్కువతో గ్రామాల్లోని వాడవాడలా ఎన్నో చెట్లను నాటించి తన పర్యావరణ ప్రేమని చాటుకున్నారు.ఒక వ్యక్తి మరణిస్తే..చివరి వరకు, చితిలో కూడా తోడు వచ్చేది మనం నాటిన చెట్టే అనే అంబటి ప్రభాకర్ మాటలు ఆయన సామాజిక దృక్పథానికి, జీవిత సత్యానికి నిదర్శనం. ఇలాంటి ఎన్నో నిశ్శబ్ద విప్లవాలు, సామాజిక కార్యక్రమాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి.సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ప్రభాకర్ రాజకీయాల్లోకి వస్తే బాగుంటుందని ప్రజలే బలంగా ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ ఎస్బి పల్లి సర్పంచ్‌గా ఆయన భారీ మద్దతుతో గెలుపొందారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన,తనదైన మార్కు పాలనతో,అభివృద్ధి పథకాలతో ఎస్బి పల్లిని మండలం, జిల్లాలోనే అగ్రభాగాన నిలబెట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు. కష్టకాలంలో వెన్నుచూపని ధైర్యం..గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ, అంబటి ప్రభాకర్ ఎన్నడూ అధైర్యపడలేదు.అప్పటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలిచారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి అత్యంత ముఖ్య అనుచరుడిగా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీకి సేవలందించారు.అంబటి ప్రభాకర్ పడ్డ దశాబ్దాల కష్టానికి,పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విధేయతకు దక్కిన ఉన్నతమైన గౌరవమే ఈ పిఎసిఎస్ చైర్మన్ పదవి. ఒక సామాన్య కార్యకర్తగా ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు ఒక బాధ్యతాయుతమైన చైర్మన్ స్థానాన్ని అధిరోహించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ప్రజాసేవకుడు,రైతు బిడ్డ అయిన ప్రభాకర్ ను అధిష్టానం ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల గ్రామస్థులు,పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.తన పదవికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డికి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డికి, పార్టీ కార్యకర్తలు అందరికి రుణపడి ఉంటా అని నూతన సింగిల్ విండో చైర్మన్ అంబటి ప్రభాకర్ తెలియజేశారు.

# రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు సమిష్టిగా కృషి చేద్దాం

**జిల్లా నీటి పారుదల సలహా మండలి**

**సమావేశంలో ప్రభుత్వ సలహాదారు పోచారం**

**, ఎమ్మెల్యేలు నిజామాబాద్**

**కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన కొనసాగిన సమావేశం**

**వర్చువల్ ద్వారా పాల్గొన్న కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 08 : నిజామాబాద్ ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమిష్టిగా కృషి చేద్దామని శాసన సభ్యులు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డిలు విచ్చేయగా, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూరు, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాలలో నీటి నిల్వల స్థితిగతులు, ఆయకట్టు పంటలకు సాగు నీటిని అందించే వెసులుబాటు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణకై రైతులకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ జలాశయాల ద్వారా యాసంగి పంటలకు సాగు నీటిని అందించేందుకు వీలుగా ప్రతీ సంవత్సరం రబీ సీజన్ సమయంలో జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశాలు జరిగేవని గుర్తు చేశారు. అయితే ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వ సూచనల మేరకు ఖరీఫ్ సీజన్ సమయంలోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల మునుముందు వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నందున, వరి పంట విత్తుకున్న రైతులు నష్టపోకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇంకా పంట వేసుకోని రైతులు ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతు వేదికల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం నారు ముదిరిపోయినందున వరి నాట్లు వేసే సమయం మించిపోయిందని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడమే మేలు చేకూరుస్తుందని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన తోడ్పాటును అందించాలని హితవు పలికారు. నిజామాబాద్ ఇంచార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, ఇటీవల తుపాను ప్రభావంతో కొంతవరకు వర్షాలు కురిసినప్పటికీ, ఎల్ నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 3.96 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట వేసుకున్నారని, కమాండ్, నాన్ కమాండ్ ఏరియాలలో ఇంకనూ 45 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు విత్తుకోవాల్సి ఉన్నందున వరికి బదులుగా జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, పప్పుదినుసులు వంటి ఆరుతడి పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అయినందున వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 80 టీ.ఎం.సీల పూర్తిస్థాయి సామర్థ్యం కలిగిన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ లో గత ఏడాది తరహాలోనే ఈసారి కూడా ప్రస్తుత సమయానికి 40 టీ.ఎం.సీల నీరు నిలువ ఉందన్నారు. అయితే ఈ రిజర్వాయర్ ద్వారా ఆయకట్టు పంటలకు ఏ మేరకు సాగునీటిని విడుదల చేయాలన్నది ఈ నెలాఖరు (ఆగస్టు చివరి వారం)లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న శివం కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద నిజామాబాద్ జిల్లాలో లక్షా 15 వేల ఆయకట్టు విస్తీర్ణం ఉందని, ఈ జలాశయంలో ప్రస్తుతం 10.78 టీ.ఎం.సీల నీరు నిలువ ఉన్నందున ఆయకట్టుకు మూడు నుండి నాలుగు తడులు సాగు నీటిని అందించేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు వేసుకున్న వరి పంటను పరిరక్షించేలా, ఇంకనూ పంటలు విత్తుకోని భూములలో ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్న సింగూర్ రిజర్వాయర్ కు మరమ్మతులు చేపడుతున్న కారణంగా సామర్థ్యం మేరకు నీటిని నిలువ ఉంచే పరిస్థితి లేదని, ప్రస్తుతం నిలువ ఉన్న 4.140 టీ.ఎం.సీల నీటిని తాగునీటి సరఫరాకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇది 60 నుండి 90 రోజులకే సరిపోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని వర్షాలు కురిసినట్లయితే మరో 4 టీ.ఎం.సీల వరకు వరద జలాలను సింగూర్ లో నిలువ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తద్వారా పై మూడు జిల్లాలకు వచ్చే ఐదారు నెలల వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదని సూచించారు. భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందేలా జిల్లాలో జలసిరి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. కాగా, కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాల, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని సంతరించుకున్నాయని, నిర్దేశిత ఆయకట్టుకు సాగు నీటిని అందించవచ్చని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బోరుబావులపై ఆధారపడి అత్యధిక మంది రైతులు పంటలు సాగు చేస్తున్నందున భూగర్భ జలాలు వృద్ధి చెందేలా వాటర్ షెడ్ కార్యక్రమాలను విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, నిజాంసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతంగా ఉన్న ఆర్మూర్ నియోజకవర్గానికి కాలువలు సక్రమంగా లేక సాగర్ జలాలు అందడం లేదని అన్నారు. కేవలం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 40వేల ఎకరాలకు సాగు నీరు అందుతోందని తెలిపారు. దీనివల్ల అనేకమంది బతుకుదెరువు కోసం గల్ఫ్ కు వలస వెళ్ళారని, ప్రస్తుతం సాగునీటిని అందించకపోతే మరింత మంది గల్ఫ్ బాట పట్టే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్మూర్, ఆలూర్, నందిపేట తదితర మండలాల లోని ఆయకట్టుకు ఎత్తిపోతల ద్వారానైనా సాగు నీటిని అందించాలని కోరారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులను సవాల్ గా స్వీకరిస్తూ, అన్ని వర్గాల వారిని దీని ప్రభావం బారి నుండి కాపాడేలా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం వల్ల ఇటీవల కురిసిన వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయని, అందుబాటులోకి వచ్చిన నీటి వనరులను వృధా కాకుండా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాహితి మణిపూసల పుస్తకం ఆవిష్కరణ పై ప్రత్యేక కథనం.

షాద్ నగర్ ఆగస్టు 8, ( లోకల్ గైడ్ ). వయసు మీద పడుతున్నా ఆయనలోని సాహితీ పిపాసన ఏమాత్రం తగ్గలేదు.... అక్షరాల పట్ల ఆయనకున్న మక్కువ ( పట్టు ) కు వయోభారం ఏ మాత్రం అడ్డుకట్ట కాలేదు.... దశాబ్దాల పాటు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచిన కోట్ల దయానందం ఆయన, పదవీ విరమణ పొందిన తర్వాత కూడా తన కలంతో సమాజానికి మేలుకొలుపు కోసం పాటుపడుతున్నారు. తన మదిలో మెదిలిన భావాలను, డైరీల్లో దాచుకున్న అక్షరాలను ఇప్పుడు “సాహితీ మణిపూసలు” గా మన ముందుకు తీసుకువస్తున్నారు షాద్‌నగర్ గడ్డకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, పద్య కవి కోట్ల దయానందం సార్.

### మొగిలిగిద్ద నుంచి మొదలైన అక్షర ప్రస్థానం...

స్వాతంత్ర్య దినోత్సవం రోజైన 1954 ఆగస్టు 15వ తేదీన కోట్ల లక్ష్మమ్మ, కోట్ల జంగయ్య దంపతులకు జన్మించిన దయానందం బాల్యం అంతా మొగిలిగిద్ద పాఠశాలలోనే సాగింది. ఆ తర్వాత ఉన్నత విద్యాభ్యాసం కోసం షాద్‌నగర్ చేరుకున్నారు. విద్యార్థి దశ నుంచే తెలుగు భాషపై అమితమైన మక్కువ పెంచుకున్న ఆయన ఉపాధ్యాయుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన దీపాలు వెలిగించారు.

### ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నో సత్కారాలు...

విద్యాబోధనలో ఆయన అంకితభావానికి, నిబద్ధతకు నిదర్శనంగా ఎన్నో పురస్కారాలు ఆయన్ని వరించాయి. 1996లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఆయన తన ప్రతిభను మరింత మెరుగుపరుచుకుంటూ 1998లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా సత్కారం (అవార్డు ) అందుకున్నారు. ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, విరామ సమయాల్లో పద్య పఠనం, కవితా రచనలపై దృష్టి సారించారు.

### సాహితీ మణిపూసల సృజన.. వెనుకున్న స్ఫూర్తి...

ఉద్యోగ జీవితంలో సుమారు 400కు పైగా అద్భుతమైన పద్యాలు రాసినా, బిడియం వల్లనో మరే ఇతర కారణాల వల్లనో వాటిని ఎప్పుడూ బహిర్గతం చేయలేదు. అయితే, 2025 సెప్టెంబర్ నెలలో షాద్‌నగర్‌లో శ్రీ అనంత సాహిత్య సమితి ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనం దయానందం సార్ లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆ సభలో దొరవేటి ‘ప్రకృతి పరిమళం’ అనే పుస్తకాన్ని చూసి ఆయన అమితంగా స్ఫూర్తి పొందారు. ఆ తర్వాత వాడిచర్ల సత్యం ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో తన కలానికి పదును పెట్టారు. వయోభారం వెంటాడుతున్నా లెక్కచేయకుండా కేవలం మూడు నెలల రికార్డు సమయంలోనే 250కి పైగా మణిపూసలను రచించి తనలోని అక్షర శక్తిని చాటుకున్నారు.

### మనవరాలి పేరుతోనే తొలి ప్రచురణ...

తన ముద్దుల మనవరాలు “సాహితి” పేరు కలిసి వచ్చేలా ఈ పుస్తకానికి “సాహితీ మణిపూసలు” అని నామకరణం చేయడం ఆయన కుటుంబ అనుబంధానికి, వాత్సల్యానికి అద్దం పడుతోంది. భార్య జయలక్ష్మి గారు, సంతానం వసుంధర, వసంత లక్ష్మి, మాధవీలత కూతుళ్లు కాగా కుమారుడు కోట్ల రాఘవేందర్, కోడలు ప్రశాంతి తదితర కుటుంబ సభ్యుల నిరంతర ( సహకారం ) ప్రోత్సాహంతో ఈ అక్షర యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

### అముద్రిత రచనలు ఎన్నో.. వరించిన బిరుదులు...

కేవలం ఈ ఒక్క పుస్తకానికే ఆయన సాహితీ సేవ పరిమితం కాలేదు. ఆయన కలం నుండి జాలువారిన మరో 400కు పైగా పద్యాలు, పిల్లల కోసం ప్రత్యేకంగా రాసిన బాల గేయాలు, సమాజంలో జరుగుతున్న ఎన్నో అంశాలు, ప్రాముఖ్యతపై రచించిన కవితలు, పద్యాలు, పూరణాలు ఇంకా అముద్రితంగానే ఉన్నాయి. సమాజానికి ఆయన అందిస్తున్న ఈ అక్షర సేవను గుర్తించిన సాహితీ లోకం ‘మణిపూసల కవిభూషణ!’ అనే బిరుదుతో సత్కరించింది. షాద్‌నగర్ లయన్స్ క్లబ్ వారు ‘పద్య కవి’గా ఘనంగా సన్మానించారు.

### యువతకు దయానందం సార్ దిశానిర్దేశం....

నేటి యువతను ఉద్దేశించి ఆయన ఇస్తున్న సందేశం ఎంతో స్ఫూర్తిదాయకం. “యువత మొట్టమొదటగా కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి. చరిత్రలో ఎంతో మంది గొప్ప మహనీయులు ఉన్నారు, వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి. వారు చూపిన సన్మార్గంలో పయనిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకొని భావి తరాలకు ఆదర్శంగా నిలవాలి” అని దయానందం సార్ పిలుపునిచ్చారు.

# సాహిత్యంలో లెజెండ్ గద్దరన్న

# గద్దర్ వర్ధంతి సభలో జన నాట్యమండలి నాయకుడు సంజీవ్

హనుమకొండలో ఘనంగా గద్దర్ వర్ధతి సభ



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు08(లోకల్ గైడ్ న్యూస్):జనం సమస్యలకు జనం బాషను, జనం యాసను, భౌతికవాదాన్ని జోడించి సాహిత్యంలో కొత్త ఒరవడిని సృష్టించిన గొప్ప కవి, కళాకారుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాహిత్యంలో లెజెండ్ అని జననాట్యమండలి నాయకుడు సంజీవ్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో గద్దర్ గళం ఆధ్వర్యంలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 3 వ వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన ఆయన మాట్లాడారు. తరతరాలుగా దేశంలో జరుగుతున్న దోపిడి, దేశ భూస్వామ్య, పాలకుల దోపిడీకి ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ తోడై దోపిడి ఎలా కొనసాగిందో, ఆ దోపిడిలో చిక్కుకున్న ప్రజలు ఎలా విలవిలలాడారో గద్దర్ ప్రతి పాటలో కనపడుతుందని అన్నారు. ప్రజల అజ్ఞానం, మూఢనమ్మకాలు, పాలకుల దోపిడి, పోలీసుల ప్రవర్తనపై ప్రజల బాషలో, పలు భాషల్లో పాడి ప్రజలను చైతన్యం చేసి ప్రజా యుద్ధానికి సిద్ధం చేసిన యుద్ధ నౌక గద్దర్ ప్రపంచంలోనే గొప్పవాడని అన్నారు. గద్దర్ అజ్ఞాతంలో ఉన్నపుడు అన్న కోసం మూడు సంవత్సరాలు ఆటో నడిపి గద్దరన్నను సాధుకున్నట్లు ఆవేదనతో మాట్లాడాడు. సాంస్కృతిక ఉద్యమంలో నిర్మాణాత్మకమైన సమస్యల గురించి గద్దర్ వ్రాశాడని, సామ్రాజ్యవాదం గురించి, అమెరికా దోపిడి గురించి రచించి పాడిన గద్దర్ కార్మికుల గురించి, కర్షకుల గురించి, మహిళల గురించి, కూలీల గురించి, తల్లుల త్యాగం గురించి, విద్యార్థుల త్యాగాల గురించి ఏ వర్గాన్ని కూడా విస్మరించకుండా చైతన్యపరిచి తన జీవితాంతం పోరాటం చేశాడని అన్నారు. ఆయా వర్గాల సమస్యలపై, ప్రజల విముక్తికై గద్దరన్న పాడిన పాటలను సంజీవన్న పాడి సభను ఉత్తేజపరిచారు. డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్యూడలిజంతో ప్రజాస్వామిక చర్చలు సాధ్యం కావని, అందుకే పీడిత వర్గాలు విప్లవించాయని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ పాలకులు గద్దర్ పేరును మాత్రమే వాడుకుంటున్నాయని, ఆయన ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తున్నారని విమర్శించారు. గౌరవ అతిథి యశపాల్ మాట్లాడుతూ జనపదాలను విప్లవీకరించాలనే లక్ష్యంతో గద్దర్ అద్భుతమైన పాటలు రాశాడని వివరించారు. గద్దర్ పేరుతో ఒక సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దర్ విగ్రహాన్ని హన్మకొండలో ఏర్పాటు చేయాలని ప్రొ. తిరునహరి శేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎగ్గడి సుందర్ రామ్ స్వాగతం పలుకగా సిపిఎం నాయకులు చుక్కయ్య, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు రమక్క, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లన్న, అసంఘటిత కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు నలిగింటి చంద్రమౌళి, డి బి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, డాక్టర్ మంద వీరస్వామి, తెలంగాణ శ్యాం, సీనియర్ న్యాయవాదులు పులి సత్యనారాయణ, రామస్వామి, షేక్ అబ్దుల్ నబీ, విలాసాగరం సురేందర్ గౌడ్, బండి మొగిలి, సారంగపాణి, రాచకొండ ప్రవీణ్ కుమార్, వివిధ సంఘాల నాయకులు వలి ఉల్లా ఖాద్రీ, నున్న అప్పారావు, నరోత్తమ్ సూరీ, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, కోండ్ర నరింగరావు, దూడల సాంబయ్య, సింగారపు అరుణ న్యాయవాదులు గురిమిల్ల రాజు, ప్రభంజన్, రాజేందర్, చెరిపెల్లి ఆనంద్, కామ్రేడ్ వివిధ సంఘాల నాయకులు గుమ్మడిరాజు సాంబయ్య, జనగాం కుమారస్వామి, కన్నం సునీల్, అంకేశ్వరపు రాంచందర్, శ్యాం, చారువాక, ఓంబ్రహ్మమ్, కళక్క, రాదక్క, మాదాసి సురేష్, కెదాసి మోహన్, సంఘి ఎలేందర్, కేడల ప్రసాద్, కన్నాల రవి, అంబాల అనిల్, ప్రముఖ కవులు కళాకారులు బి.కె, మచ్చ దేవేందర్, గద్దర్ సాంబయ్య, యోచన, దార దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయానికి విరాళం




గండిపేట్, ఆగస్టు 8 (లోకల్ గైడ్) : నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పుప్పాలగూడ పరిధిలోని మర్రిచెట్టు దగ్గర ఉన్న శివాలయానికి ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పుప్పాలగూడ యూనిట్ సభ్యులందరూ కలిసి మొత్తం రూ. 51, 116 చెక్కులను శివాలయం పూజారి మల్లికార్జున శర్మకు శనివారం అందించారు. ఈ సందర్భంగా వేణు మాధవ్, జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ , రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్ యూనిట్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దాతల సహాయం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దారం వేణు మాధవ్, అధ్యక్షుడు, అఓపా పుప్పాల గూడ యూనిట్ దారం భాను చందర్, ప్రధాన కార్యదర్శి అప్పోని యుగంధర్, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పలారం బండి ఊరేగింపు

**విశ్వశాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పోతురాజుల విన్యాసాలు,కళాకారుల ఆటపాటలు**

**డప్పు చప్పులతో,యువత కేరింతలతో మారుమోగిన కొత్తూరు పట్టణం**



కొత్తూర్ ఆగస్టు 08 (లోకల్ గైడ్) ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో విశ్వశాంతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మేకల నరసింహ యాదవ్,ఉపాధ్యక్షులు ఎస్.సుధాకర్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.పోచమ్మ గుడి నుండి మైసమ్మ గుడి వరకు సాగిన ఈ ఊరేగింపు బాణాసంచా,బ్యాండ్ వాయిద్యాలు,డప్పు చప్పుళ్ళు, కళాకారుల నృత్య ప్రదర్శనతో కనువిందు చేసింది.కొత్తూరు పట్టణంలో పలారం బండి ఊరేగింపు నిర్వహించడంతో యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మహిళలు,చిన్నారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యూత్ క్లబ్ సభ్యులు మేకల రవీందర్ యాదవ్,నాగరాజ్ శర్మ,బండి శ్రావణ్ యాదవ్,మేకల రాజు యాదవ్,మేకల గణేష్ యాదవ్,టెంట్ కుమార్ యాదవ్,మొర్ర కార్తీక్ రెడ్డి,మాసుల సురేందర్,లక్ష్మారెడ్డి,జండ గూడెం యాదయ్య గౌడ్, ఎంబడి భాస్కర్,మేకల కుమార్ యాదవ్,శేఖర్ యాదవ్,మెకానిక్ గిరి,మాసుల రాజు ముదిరాజ్, ఎరుకలి శ్రవణ్,వెంకటేష్ ముదిరాజ్, వేణు గోపాల్ చారి,నరసింహ గౌడ్,బాలకృష్ణ,గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలం లో శ్రీనన్న ఆత్మీయ భరోసా అందజేత

**60 కుటుంబాలకు 6 లక్షల రూపాయలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడాలి గోవింద రావు**





నేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన 60 కుటుంబాల వారికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఆదేశాలతో శ్రీ= చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున 60 కుటుంబాలకు 6 లక్షల రూపాయలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ప్రభుత్వ నిధులతో మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ మరోవైపు శ్రీ= చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.పేద ప్రజల ఇంటి పెద్ద కొడుకు గా ఉంటానన్న మాటను శ్రీనివాసరెడ్డి గారు నిలబెట్టుకుంటున్నారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్,కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల అంజని,నంబురి రామారావు, పసుపులేటి ఉపేందర్,చిన్నంశెట్టి రాంబాబు,లిక్కి వీరబాబు,కోడిరెక్క వినోద్,గొలుసు పవన్ వాకా శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ నూతన చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు మాజీ జెడ్పీటీసీ తండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అభినందనలు



కొత్తూర్ ఆగస్టు 08 (లోకల్ గైడ్)రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ఫ్యాజా -- సింగిల్ విండో) నూతన చైర్మన్లు, పాలకవర్గ సభ్యులుగా నియమితులైన ప్రతి ఒక్కరికీ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రైతులకు ప్రభుత్వం అందించే రుణాలు, విత్తనాలు,ఎరువులు మరియు ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా పీఏసీఎస్‌లు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి నూతన చైర్మన్లు, సభ్యులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆకాంక్షించారు.పీఏసీఎస్‌లు కేవలం సహకార సంఘాలు మాత్రమే కాదు.రైతుల ఆర్థిక అభివృద్ధికి బలమైన వేదికలు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్లు,పాలకవర్గ సభ్యులు రైతుల పక్షాన నిలిచి, ప్రతి రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలి" అని తండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి, రైతుల ఆర్థిక ప్రగతికి సహకార వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు, సభ్యులు తమ పదవులకు వన్నెతెచ్చే విధంగా పనిచేసి, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి వారందరికీ తండ్ర విశాల శ్రావణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# మక్తల్ లో ఘనంగాపండుగ సాయన్న జయంతి



నారాయణపేట ఆగస్టు 8:మక్తల్ పట్టణంలో శని వారం పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు.నారాయణపేట జిల్లా నాయకులు మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్, కావలి ప్రవీణ్ ఆధ్వర్యం లో పండుగ సాయన్న వేడు కలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ పండుగ సాయన్న చరిత్ర గురించి మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ప్రజా వీరు డు. 1850 నుంచి 1900 మధ్య కాలానికి చెందిన ఈయన,మహబూబ్‌నగర్‌కు సమీపంలోని నవాబ్ పేట మండలం, మెరుగోని పల్లె గ్రామంలో తల్లి సాయ మ్మ, తండ్రి అనంతయ్య లకు జన్మించాడనీ తెలిపారు. వెట్టిచాకిరి, అక్రమ పన్నులతో ప్రజలను పీడించే నిజాం భూస్వామ్య వ్యవస్థను ఎదిరించి, పేదలకు అండగా నిలిచి, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా, ప్రజా వీరుడిగా చరిత్రలో నిలిచిపోయాడనీ అన్నారు. ఈ కార్యక్రమం లో మక్తల్ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్ గౌడి బాల్ రెడ్డి ఉమేష్ కృష్ణ గౌడ్ వీరేష్ మామిళ్ళ అనిల్ లక్ష్మినారా యణ వీరమహిళలు డాక్టర్ సబిత లలిత భాగ్య సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువ సమ్మేళనం కరపత్రాల పంపిణీ



నారాయణపేట ఆగస్టు 8:నారాయణపేట పట్టణంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 12 ఆగస్టు 2026 రోజు బుధవారం సాయం త్రం5 గంటల 30 నిమిషా లకు యువ సమ్మేళనం కార్యక్రమం జిల్లా కేంద్రంలో ని శిలా గార్డెన్స్ దగ్గర నిర్వహించ బడుతుందనీ నిర్వాహకులు నగర సంఘ్ సర్ చాలక్ డ్రాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని గాంధీనగర్ లో యువకులకు కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.యువకులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యబిలో హాజరై జయ ప్రదం చేయాలని ఆర్ఎస్ ఎస్ నగర సంఘ సంఘచా లక్ డాక్టర్ డి.మదన్ మోహన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తంగా ప్రాంత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు.పట్టణంలోని యువ సమ్మే ళనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సంఘ నాయ కులు మేడం ప్రభాకర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బోనాల జాతర

**అట్టహాసంగా ఆషాఢ బోనాల వేడుకలు**



ఖమ్మం జిల్లా వైరా ఆగస్టు 08: లోకల్ గైడ్ స్థానిక వైరాలోని వాణి వివేకానంద విద్యాలయంలో ఆషాఢమాస బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయినీలు సంప్రదాయబద్ధంగా బోనాలను తయారు చేసి, అమ్మవారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి బోనాల వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు, ప్రిన్సిపాల్ వాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకమైన బోనాల పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించి, వాటిని గౌరవించేలా చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పాఠశాలలో ఇటువంటి సాంప్రదాయ పండుగలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు పాల్గొనడం, బోనాల వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం లోగా ఆలయాల ఆధునీకరణ పనులు పూర్తి. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి,మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయాల ఆధునీకరణ పనులు వచ్చే శ్రావణమాసంలోగా గూడెం సత్యనారాయణ స్వామి,శ్రీ విశ్వనాథ ఆలయాల అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.ఈ మేరకు ఆలయల పునఃనిర్మాణ వీడియోలు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు.శనివారం మంచిర్యాలలోని నార్త్ ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం అభివృద్ధి పనులు పుష్కర ఘాట్ల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి శ్రావణమాసంలోగా అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని అన్నారు. వచ్చే పుష్కరాల వరకు గూడెం అభివృద్ధి పనులు పుష్కర ఘాట్లు పూర్తి అవుతాయని తెలిపారు.ఆలయ పునర్నిర్మాణంతో పాటు భక్తులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు పుష్కర ఘాట్లు బోటింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయం పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభించి త్వరలో పూర్తి చేస్తారని తెలిపారు.ఈ సమావేశంలో డిసిసి జిల్లా మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు,లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు,సర్పంచ్ నలిమెల రాజు,లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి,మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ మంగిలాల్,కార్పొరేటర్లు,నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లాకు రానున్నారు.

**నర్సంపేట నియోజకవర్గంలోని దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు08(లోకల్ గైడ్ న్యూస్):స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లి ఆయనఆకుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు.పెద్ది సుదర్శన్ కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థికసాయం..!! పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలవాలని నిర్ణయం తీసుకుందని అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించారు. సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున, ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు, మొత్తంగా రూ.2.25 కోట్లు ఇవ్వాలని, ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, కుటుంబ సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని కేసీఆర్ భరోసానిచ్చారు.

# కార్పొరేట్ శక్తుల నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడాలి

**ఆగస్టు 10న ఎస్‌కేఎం జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: పీవైఎల్ రాష్ట్ర నాయకుడు భూక్య శివ నాయక్**



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 7: వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేలా కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో దేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం 84వ వార్షికోత్సవం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమానికి రైతులు, కార్మికులు, కర్షకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ రంగం నుంచి వైదొలగేలా ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ, రుణమాఫీ చట్టం, పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం--2025, విత్తన బిల్లుతో పాటు రైతులకు నష్టం కలిగించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమానికి పీవైఎల్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మంగన్న, మీసం శ్రీను, పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకులు భాగ్యక్క, రాధా తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోట్ల దయానంద రచించిన "సాహితీ మణిపూసలు" పుస్తక ఆవిష్కరణ

( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో ఈ రోజు ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు సాహితీ కళాభారతి మరియు శ్రీ అనంత సాహిత్య సంస్కృతిక సంయుక్త వేదికల ఆధ్వర్యంలో కోట్ల దయానందం రచించిన సాహితి మణిపూసలు అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ కోట్ల దయానందం మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పుస్తక ప్రేమికులు, సాహితివేతలు ప్రతి ఒక్కరూ హాజరై తమ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మొక్కలు నాటిన యువనేత విష్ణువర్ధన్ రెడ్డి

**ప్రతి శనివారం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు08(లోకల్ గైడ్ న్యూస్)లిహనుమకొండ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి శనివారం 60వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బ్యాంక్ కాలనీలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సుమారు 20 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు.ప్రతి శనివారం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణకు బాధ్యత వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం...

**మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, (ఆగష్టు 08 ):శేరిలింగంపల్లి డివిజన్... ప్రశాంతి నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయి. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అశోక్, అశోక్, మురుగేష్, శ్రీనివాస్, సత్తి కుమార్, గోపాల్, ప్రణేష్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజకుమార్, సుధాకర్ రెడ్డి, కృష్ణ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# డ్యూటీకి వెళ్లి అదృశ్యమైన కానిస్టేబుల్...



లోకల్ గైడ్ మాదాపూర్ : గోపాలాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఏళ్ల లోకేష్ రెడ్డి (28) అదృశ్యమయ్యారు. ఏప్రిల్ 10, 2026 ఉదయం నుంచి ఆయన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లోకేష్ రెడ్డి, ఏ. గోవర్ధన్ రెడ్డి కుమారుడు. ఆయన పోలీస్ కానిస్టేబుల్‌గా 2020 బ్యాచ్‌లో విధుల్లో చేరారు. గతంలో చత్రినాక పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఆయన ప్రస్తుతం గోపాలాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఖానామెట్ గ్రామంలోని ఇజ్జత్‌నగర్‌లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు.ఏప్రిల్ 10న ఉదయం సుమారు 9 గంటలకు పోలీస్ యూనిఫాంలో డ్యూటీకి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. అనంతరం తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆయన మొబైల్ నంబర్లు 7095350801, 8712519269కు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్‌గా ఉన్నాయి.స్నేహితులు, బంధువులు, సహచరులను సంప్రదించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించకపోవడంతో లోకేష్ రెడ్డి తల్లి శ్రీమతి ఏళ్ల విజయ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ఆయన ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.లోకేష్ రెడ్డి ఆచూకీ లేదా ఆయనకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వారు వెంటనే మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 8712663109, ఎస్‌హెచ్‌ఓ కే.వి. సుబ్బారావు, 8712663100, ఏఎస్ఐ పి. మనోహర్, 8712567299 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# మంత్రి పొన్నంకు ప్రభుత్వ భవనాలను మంజూరు చేయాలని ప్రతిపాదనలిచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 8: వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి తో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి పలు కీలక అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనల నివేదికలను సమర్పించారు. వనపర్తి సెగ్మెంట్ ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంతో పాటు, బీసీ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వసతులు కల్పించాలనే ఉద్దేశంతో మొత్తం నాలుగు బీసీ సంక్షేమ విద్యాసంస్థల నూతన భవనాలు, అలాగే శాస్త్రీయ డ్రైవింగ్, టెస్ట్ ట్రాక్‌తో కూడిన జిల్లా రవాణా కార్యాలయ భవనం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను అందజేశారు. శాస్త్రీయ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌తో కూడిన జిల్లా రవాణా కార్యాలయ నూతన భవనం, చిట్యాల, (వనపర్తి) ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర) నూతన భవనం, కడుకుంట్లలో ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలుర) నూతన భవనం, పెబ్బేరులో ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల) నూతన భవనం, వెల్టూరులో ఎంజేపీ తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల) నూతన భవనాలు ఉన్నాయన్నారు .వనపర్తి జిల్లాకు అవసరమైన రవాణా మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంతో పాటు, బీసీ విద్యార్థులకు మెరుగైన వసతి, విద్యా సౌకర్యాలు అందించేందుకు ఈ భవనాల నిర్మాణం ఎంతో అవసరమని మంత్రి కి వివరించారు. ఆయా ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య, ప్రస్తుత వసతులు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన భవనాలను మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సమర్పించిన ప్రతిపాదనలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని తెలిసింది. వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఈ ప్రతిపాదనలను పరిశీలించి, ఆయా శాఖల పరిధిలో అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి త్వరలోనే వీటికి మంజూరు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పట్ల సానుకూలంగా స్పందిన మంత్రి కి ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి ని పరామర్శించిన షాద్ నగర్ జేఏసీ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జాతీయ నాయకులు, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి సతీమణి కత్తి భవాని ఇటీవల మరణించిన సందర్భంగా హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి పరామర్శించడం జరిగింది.ఈ దుఃఖ సమయంలో భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించాలని ప్రార్థించారు.ఇట్టి కార్యక్రమంలో టిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్,జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ,కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొని దివంగత కత్తి భవానికి నివాళులర్పించారు.

# ఎంపీ అరుణ ను కలిసిన మైనార్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ



నారాయణపేట ఆగస్టు 8:రాష్ట్ర మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ శనివారం హైదరాబాద్ లో పాలమూరు ఎంపీ డి కే అరుణ ను మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడానికి సహకరించి నందుకు ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా బిజెపి మైనార్టీ మోర్చ ను పటిష్టం చేస్తానని రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి, పగుడాకుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి ఆర్థిక సహాయం



(లోకల్ గైడ్ షాద్ నగర్ ) కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన దావీద్ శుక్రవారం ఆకస్మికంగా మరణించారు. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు బాధ్యత కుటుంబానికి తన వంతు సహాయాన్ని అందిస్తూ భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలు కావాలి బాబు డానియల్ విజయ్ కుమార్ నరసింహ బోడ మల్లేష్ ఆశీర్వాదం కావలి మహేష్ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలి

పారిశుధ్ధ్య నిర్వహణపై ఎంఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 8:- ఆనంద్‌నగర్ ఎక్స్ రోడ్డు, జీఎస్ఐ రోడ్డు పరిసరాల్లో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, పౌర సౌకర్యాలపై ఎంఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్, డీసీ, డీఈ, ఏఈ, పారిశుద్ధ్య విభాగం, రామ్‌కీ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా రహదారుల వెంట పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు, పచ్చ వ్యర్థాలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని సూచించారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.రోడ్డు మార్జిన్లు, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా పర్యవేక్షణ పెంచాలని, డ్రైన్లు, వర్షపు నీటి ప్రవాహ మార్గాలను ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చోట పూడిక తొలగించాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.పారిశుధ్ధ్య కార్మికులు, వాహనాలను అవసరమైన మేరకు అందుబాటులో ఉంచి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత క్షేత్రస్థాయి అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న డా.రసమయి బాలకిషన్‌కు ఘన స్వాగతం



బెజ్జంకి ఆగస్ట్ 8 (లోకల్ గైడ్): అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత డా. రసమయి బాలకిషన్‌కు బెజ్జంకి మండల బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.రసమయి బాలకిషన్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, ఎలా శేఖర్ బాబు, అలవాల స్వామి, లింగాల వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి కల్వర్టు పనులు వేగవంతం చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం
- జడ్చర్ల పురపాలక పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్



మహబూబ్ నగర్ ఆగస్ట్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్ నగర్ జిల్లాజడ్చర్ల మున్సిపాలిటీలో కొనసాగుతున్న వర్షపు నీటి కాల్వ పనులు, జాతీయ రహదారి పనులు, కల్వర్టు పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా పనుల పురోగతి, నాణ్యతను సమీక్షించి, సంబంధిత మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులను పనులను వేగవంతం చేసి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అన్ని సంబంధిత శాఖల మధ్య సరైన సమన్వయం ఉండేలా చూడాలని, ముఖ్యంగా పనులు జరుగుతున్న సమయంలో సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేదా సమస్యలు కలగకుండా ఉండేందుకు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. నాణ్యత భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

# పాఠశాలలో బోనాల సందడి. అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.



నిర్మల్ : లోకల్ గైడ్ :తానూర్ మండలంలోని భోసి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాల ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పోతరాజుల వేశాదరణతో ఆలరించగా మహిళా విద్యార్థులు బోనాలను అలంకరించి, సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంల ముందుగా పాఠశాలలో కొలువైన జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు నైవిధ్యం సమర్పించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన అమ్మవారి ప్రతిమకు అలంకరించి పూజలు నిర్వహించింది పెట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తెలంగాణ జానపద గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యతాభావం పెంపొందించేందుకు పండుగలను పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు.బోనాల వేడుకలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉపసర్పంచ్‌పై దాడి.. కఠిన చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్

ఇబ్రహీంపట్నం /యాచారం, ఆగస్టు8 ( లోకల్ గైడ్): మండల పరిధిలోని ధర్మన్నగూడ ఉపసర్పంచ్ గౌర నాగరాజుపై జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం యాచారం పోలీస్‌స్టేషన్ ఎదుట ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాగరాజును అభివృద్ధి పనులను అడ్డుకోవడంతో పాటు బండ చేన్నయ్య, శ్రీనివాస్, అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు భౌతికంగా దాడి చేశారని తెలిపారు.ప్రజాప్రతినిధులపై వరుసగా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నెల రోజుల క్రితం తక్కళ్లపల్లి తండా ఉపసర్పంచ్‌పై కూడా దాడి జరిగిందని గుర్తుచేశారు.ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.నాగరాజుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరగకపోతే డీసీపీ, డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని కార్తీక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షులు శివ గౌడ్, ఉపాధ్యక్షులు రోహిత్ , మచ్చ అనిల్ కుమార్ ,రాజు, మధుకర్ రెడ్డి వివిధ మండలాల ఫోరం అధ్యక్షులు ,ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, పరిశోధన, ఆవిష్కరణలతోనే 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యం

- పాలమూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజన్ ఇండియా--2047 జాతీయ సదస్సు రెండో రోజు

మహబూబ్‌నగర్ ఆగస్టు 8 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)

పాలమూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కంహ శాంతి వనంలో నిర్వహిస్తున్న "విజన్ ఇండియా--2047" రెండు రోజుల జాతీయ సదస్సు రెండో రోజు కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సమూలంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకొని విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది విద్యార్థులకు ఇంగ్లీషులో చదవడం, లెక్కలు చేయడం, కనీసం తెలుగులో చదవడం కూడా సరిగా రాని పరిస్థితులు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో వారు పోటీ ప్రపంచంలో ఎలా రాణించగలరనే అంశాన్ని ముఖ్యమంత్రి గుర్తించి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.పాలమూరు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రజాప్రతినిధుల కృషి.పాలమూరు విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, గతంలో విశ్వవిద్యాలయాన్ని నల్గొండకు కేటాయించి నాగార్జునసాగర్‌తో అనుసంధానం చేయాలనే ప్రయత్నం జరిగినప్పుడు పాలమూరు ప్రాంత విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి నల్గొండకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడేదని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులను అప్పటి ప్రజాప్రతినిధులు గుర్తించి, ప్రత్యేకంగా పాలమూరుకు విశ్వవిద్యాలయం కావాలని కోరుతూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కలిసి పాలమూరు విశ్వవిద్యాలయం మంజూరు చేయించుకున్నామని వివరించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నిర్మిస్తున్న విశ్వవిద్యాలయ భవనాల్లో పాలమూరు విశ్వవిద్యాలయం భవనాలు అత్యంత మెరుగ్గా ఉండేలా అభివృద్ధి జరుగుతోందని డాక్టర్ జి.చిన్నారెడ్డి ప్రశంసించారు. క్రీడలతో విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆలోచనా విధానం.పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులను గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడంతో పాటు విద్య, క్రీడలపై ఆసక్తి పెంచవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో క్రీడలకు ప్రత్యేక



ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.ఇటీవల జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారతదేశం మూడో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.జాతీయ సదస్సుల ద్వారా కొత్త ఆవిష్కరణలు, నూతన పరిశోధనలు వెలుగులోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.వాతావరణ మార్పుల ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశోధనల ద్వారా పరిష్కరించేందుకు శాస్త్రవేత్తలు, పరిశోధకులు కృషి చేయాలని సూచించారు.పాలమూరు విశ్వవిద్యాలయం అభివృద్ధికి, ఆర్థిక వనరుల సమీకరణకు, విద్యా అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పిస్తే, ముఖ్యమంత్రి స్వయంగా పాలమూరు జిల్లా వాసి అయినందున ఆయనతో మాట్లాడి నిధులు మంజూరు చేయించేందుకు తమ వంతు కృషి చేస్తామని డాక్టర్ చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఇలాంటి జాతీయ స్థాయి సదస్సులు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు.

## 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో ప్రథమ స్థానంలో నిలపాలి: డి.కె. అరుణ

మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో ప్రథమ స్థానంలో నిలపాలనే పట్టుదలతో పనిచేస్తున్నారని తెలిపారు.

సక్సెస్, న్యూ రిసోర్సెస్, ఇన్నోవేషన్స్, ఇంటరాక్షన్, న్యూ కొలాబరేషన్స్‌లి వంటి అంశాల ద్వారా భారతదేశం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందని పేర్కొన్నారు.పాలమూరు విశ్వవిద్యాలయం పరిశోధన, స్టార్టప్‌లు, సాంకేతికత రంగాల్లో ముందంజలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. భారత ప్రభుత్వం ఎడ్యుకేషన్, ఎంపవర్‌మెంట్, ఎన్విరాన్‌మెంట్, ఇన్నోవేషన్, టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేశంలోని యువతకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించి ఉన్నత రంగాల్లో రాణించాలని సూచించారు.విశ్వవిద్యాలయాల అభివృద్ధి, యువత అభివృద్ధి, మహిళల అభివృద్ధి, ఆర్థిక అభివృద్ధిలి సమాంతరంగా జరిగినప్పుడే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాకారమవుతుందని డి.కె. అరుణ పేర్కొన్నారు.

## పీఎం ఉషా నిధులతో పాలమూరు విశ్వవిద్యాలయంలో అభివృద్ధి పనులు

పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, పీఎం ఉషా నిధులతో విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల, బాలికల వసతి గృహాలు,



బాలుర వసతి గృహాల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.అదేవిధంగా కొల్లాపూర్, గద్వాల, వనపర్తి పీజీ కేంద్రాల్లో కూడా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విశ్వవిద్యాలయాన్ని ముందువరుసలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, పరిశోధనా దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు, జాతీయ సదస్సు కన్వీనర్లు ప్రొఫెసర్ డి. మధుసూదన్ రెడ్డి,డాక్టర్ కె. ప్రవీణ ఇతరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: శిలకమర్రి రాంరెడ్డి



# 'సర్ 'కు నావంతు బాధ్యత వహించాను సామాజిక కార్యకర్త సయ్యద్ నదీమ్




గండిపేట్, ఆగస్టు 8 (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓటర్ల సవరణ ప్రక్రియ ప్రారంభ దశ 150 రోజుల పాటు రాజేంద్రనగర్ సర్కిల్ డివిజన్ 121 పిఎన్టి కాలనీ, సన్ సిటీ ప్రాంతాల ప్రజలకు నా వంతు బాధ్యతగా ఎనిమరేషన్ పత్రాలను పూర్తి చేసి బి ఎల్ ఓ అధికారులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్ ప్రత్యేక సమగ్ర సవరణకు సహకరించినందుకు ఆయనను ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా నదీమ్ మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సహాయ సహకారాలతో ప్రజల సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా తన వంతు సహకారాన్ని అందించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల మేరకు హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేసుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేశానని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని మరిన్ని చేపడతానని ఆయన తెలిపారు.

# అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో సిల్వర్ మెడల్ సాధించిన బడే హర్షిత..




వాజేడు, లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పూసురు గ్రామానికి చెందిన బడే సాంబాశివరావు నాగమణి దంపతులకు హర్షిత,వర్షిణి అనే ఇద్దరు కవలలు.హర్షిత ప్రస్తుతం పెద్దగొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నారు.హర్షిత చిన్నప్పుడే తన తల్లిని కోల్పోయింది.చిన్నప్పటి నుంచి తండ్రి సాంబశివరావు తన పిల్లలను కష్టపడి చదివించి పోషించారు.హర్షిత,వర్షిణి ఇద్దరు చదువులోనూ మరోవైపు క్రీడల్లోనూ తమ ప్రతిభను కనబరుస్తూ జిల్లా,రాష్ట్ర స్థాయిలోనూ రాణిస్తున్నారు.కాగా శుక్రవారం హన్మకొండలో జరిగిన తెలంగాణ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్,లాంగ్ జంప్ లో హర్షిత సిల్వర్ మెడల్ పతకం సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,కోచ్,తండ్రి, గ్రామస్తులు చిన్నారిని అభినందించారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించిన పేరూరు వైద్యాధికారి భాస్కర్..



వాజేడు,లోకల్ గైడ్ ప్రతినిధి :- మండల కేంద్రంలో శ్రీరామనగర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బాలికలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ, హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతతో పాటు,ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.వైద్యాధికారి మాట్లాడుతూ..వర్షాకాలంలో సాధారణంగా వచ్చే జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమల నివారణ చర్యలు పాటించడం,సురక్షితమైన నీటిని తాగడం,చేతులను సబ్బుతో శుభ్రంగా ఉంచికోవాలని జాగ్రత్తలను వివరించారు.పేరూరు ఉప కేంద్రంనికి చెందిన 20 మంది గర్భిణీలను ఆరోగ్య సిబ్బంది పరిశీలించారు పరిస్థితిని సమీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించి,తగిన సూచనలు మరియు సలహాలు అందించారు.గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం,తగు మందులు మరియు ఐరన్--ఫోలిక్ యాసిడ్ మందులు పోషకాహారం తీసుకోవడం ప్రమాద సంకేతాలను గుర్తించడం, ప్రసవం కోసం ముందస్తు ప్రణాళిక చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.గర్భిణీలు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణను కులం పేరుతో దూషించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి -

**తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన సలహాదారులు డాక్టర్ ఎస్. అమరేందర్.**

**ఎరుకల కులం పేరుతో దూషించిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రా కేసు నమోదు చేయాలి.**



రాజేంద్రనగర్ ఆగస్టు 8 : (లోకల్ గైడ్ ): మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణను కులం పేరుతో దూసించిన అగ్రకులానికి చెందిన జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన సలహాదారులు ఎస్. అమరేందర్ శనివారం ఓ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎరుకల కులం పేరుతో దూసించిన అయనపై పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మంచురాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న బుడ్డా సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకం కావడం జీర్ణించుకోలేని జక్కిడి ప్రభాకర్ రెడ్డిని తను ఇష్టానుసారంగా కులం పేరుతో దూషించడంతోపాటు తన మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వాడు తక్కువ కులపోడు, అడుక్కుతినేటోడు అంటూ సంభాషించడం పరిశీలిస్తే నేను రెడ్డిని అనే కుల అహంకారం మాట్లాడినట్లు స్పష్టమౌతుందన్నారు. స్వాతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచిన కుల అహంకారం ఇంకా కొనసాగడం చాలా విచారకరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, మతాలు, వర్గాలు సమానమే అనే ఇంకిత జ్ఞానం లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అతన్ని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అతనిపై చర్యలు తీసుకున్నట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత బహుజనులు ఏకమై ఆందోళన నిరసన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. బుడ్డా సత్యనారాయణ చిన్నప్పటినుండి ఎంతో కష్టపడి తన సామాజిక వర్గంతో పాటు అన్నగారిన వర్గాలకు సేవలు చేస్తూ అండగా ఉన్న ఆయనపై కులం పేరుతో దూషించడం చాలా బాధాకరమన్నారు. తమ ఎరుకల కులమే కాకుండా దళిత బహుజనులను కించపరిచినట్లేనన్నారు. డాక్టర్ ఎస్ అమరేందర్ విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దళిత బహుజనులు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఉదండాపూర్ రిజర్వాయర్ కు పర్యాటక హంగులు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషికి ప్రభుత్వ స్పందన. ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా చేర్చిన ప్రభుత్వం.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 8 జడ్చర్ల నియోజకవర్గం లోని ఉదండాపూర్ రిజర్వాయర్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. 2026 మార్చి 26న తెలంగాణ శాసనసభలో జీరో సమయంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఉదండాపూర్ రిజర్వాయర్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రాష్ట్ర యువజన అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ స్పందిస్తూ, ఉదండాపూర్ రిజర్వాయర్ ను ప్రతిపాదిత సోమశిల, అలంపూర్ ప్రత్యేక పర్యాటక ప్రాంతం ఎస్ టి ఏ లో భాగంగా చేర్చినట్లు అధికారికంగా వెల్లడించింది. అలాగే, ఈ ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పందించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ల రూపకల్పన ప్రస్తుతం కొనసాగుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రతిపాదనకు పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖల గౌరవ మంత్రి ఆమోదం కూడా లభించినట్లు పేర్కొంది. ఉదండాపూర్ రిజర్వాయర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికంగా పర్యాటక రంగానికి భూతం లభించడంతోపాటు, యువతకు ఉపాధి అవకాశాలు, స్థానిక ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు, జడ్చర్ల నియోజకవర్గానికి పర్యాటకంగా ప్రత్యేక గుర్తింపు లభించే అవకాశం ఉంది. ఉదండాపూర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రజల ఆకాంక్షను శాసనసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక పర్యాటక ప్రాంతంలో చోటు కల్పించేలా కృషిచేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవ పై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల సాగునీటి కష్టాలకు చెక్.. ప్రాజెక్టులపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టి



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 8 : పెరుపల్లి గ్రామానికి సంబంధించిన ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన కోటిలింగాల ఆయకట్టు, నాగరాజు కట్టు, పెరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఇరిగేషన్ అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గౌరవ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు అధికారులు ఈ మూడు ప్రాజెక్టులను సందర్శించి, వాటి ప్రస్తుత పరిస్థితి, రైతులకు సాగునీటి అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరాలు సేకరించారు.పెరుపల్లి ప్రాంత రైతులకు సాగునీరు అందించడంలో ఈ మూడు ప్రాజెక్టులు కీలకపాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వాటి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేసిన అధికారులు, అవసరమైన పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరలోనే ఎమ్మెల్యేకు సమర్పిస్తామని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చెందితే పెరుపల్లి పరిసర ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతులకు నీటి సమస్యలు తగ్గుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొల్ల రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి ఉపేందర్, రైతులు అలెం చంద్రయ్య, గురవయ్య, ధనసరి వెంకన్న, వజ రాంబాబు, ధామల్ల రామారావు, పప్పుల ప్రవీణ్, మూతి ఎర్రయ్య, లక్ష్మీనారాయణ, అలెం రాంబాబు, బాటయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోయినా ఆందోళన చెందవద్దు

**నోటీసు అందిన ఓటర్లు మాత్రమే సంబంధిత ఏ ఈ ఆర్ ఓ లకు అవసరమైన పత్రాలు సమర్పించాలి**

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ --2026) ప్రక్రియలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు కనిపించని లేదా సంబంధిత కారణాలతో నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది.నోటీసు జారీ చేయడం అనేది ఓటరు పేరు తుది ఓటరు జాబితా నుంచి తొలగించినట్లు కాదని, సంబంధిత ఓటరు తన అర్హతను నిరూపించుకునేందుకు అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అవకాశం కల్పించడమేనని అధికారులు తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు మాత్రమే తమకు వర్తించే పత్రాలలో సంబంధిత పత్రం యొక్క స్వయంగా ధృవీకరించిన ప్రతిని సంబంధిత ఏ ఈ ఆర్ ఓ లకు సమర్పించాలని సూచించారు.

## సమర్పించగల పత్రాలు

కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగి/పెన్షనర్‌కు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ పే మెంట్ కార్డు 01.07.1987కు ముందు భారతదేశంలో ప్రభుత్వం, స్థానిక సంస్థలు, బ్యాంకులు, పోస్టాఫీసు, ఎల్ ఐ సి లేదా ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసిన గుర్తింపు కార్డు/ధృవీకరణ పత్రం/ఇతర అధికారిక పత్రం. సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం. పాస్‌పోర్ట్. గుర్తింపు పొందిన విద్యా బోర్డులు/విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్/విద్యా ధృవీకరణ పత్రం. సంబంధిత రాష్ట్ర అధికార సంస్థ జారీ చేసిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం అటవీ హక్కుల ధృవీకరణ పత్రం సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన ఓ బి సి / ఎస్సీ /ఎస్టీ లేదా ఇతర కుల ధృవీకరణ పత్రం. వర్తించే చోట నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ కు సంబంధించిన పత్రాలు. చట్టం/పరిపాలనా నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు నిర్వహించే ఫ్యామిలీ రిజిస్ట్రేషన్. ప్రభుత్వం జారీ చేసిన భూమి/ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం. ఆధార్‌కు సంబంధించి, భారత ఎన్నికల సంఘం 09.09.2025న జారీ చేసిన లేఖ నం. 23/2025-ఈ ఆర్ ఎస్ /లో పేర్కొన్న మార్గదర్శకాలు వర్తిస్తాయి.జనన తేదీ ఆధారంగా సమర్పించాల్సిన పత్రాలు01.07.1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు:తమ జనన తేదీ మరియు/లేదా జన్మస్థలాన్ని నిర్ధారించే పై జాబితాలోని ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించాలి.01.07.1987 నుంచి 02.12.2004 మధ్య భారతదేశంలో జన్మించిన వారు:తమ జనన తేదీ మరియు/లేదా జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రంతో పాటు, తండ్రి లేదా తల్లి జనన తేదీ/జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రాన్ని కూడా సమర్పించాలి.02.12.2004 తర్వాత భారతదేశంలో జన్మించిన వారు:తమకు సంబంధించిన పత్రంతో పాటు తండ్రి మరియు తల్లి జనన తేదీ/జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రాలను సమర్పించాలి. తల్లిదండ్రుల్లో ఎవరైనా భారతీయ పౌరులు కాకపోతే, వారి జనన సమయంలో చెల్లుబాటులో ఉన్న పాస్‌పోర్ట్, వీసా ప్రతులను సమర్పించాలి.భారతదేశం వెలుపల జన్మించిన వారు:విదేశాల్లోని భారత రాయబార కార్యాలయం/మిషన్ జారీ చేసిన జనన నమోదు ధృవీకరణకు సంబంధించిన ఆధారాన్ని సమర్పించాలి.రిజిస్ట్రేషన్/నేచురలైజేషన్ ద్వారా భారతీయ పౌరసత్వం పొందిన వారు:భారతీయ పౌరసత్వ నమోదు ధృవీకరణ పత్రం సమర్పించాలి.నోటీసు అందిన వారికి మాత్రమే పత్రాల సమర్పణడ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది. సంబంధిత ఏ ఈ ఆర్ ఓ నుంచి నోటీసు అందుకున్న ఓటర్లు మాత్రమే, నోటీసులో సూచించిన విధంగా అవసరమైన పత్రాలను సమర్పించాలి.నోటీసు అందినంత మాత్రాన ఓటరు పేరు తొలగించబడినట్లు భావించరాదని, సంబంధిత పత్రాలను నిర్ణీత విధానంలో సమర్పించి తమ అర్హతను నిర్ధారించుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.అందువల్ల నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, నోటీసులో పేర్కొన్న సూచనల ప్రకారం సంబంధిత ఏ ఈ ఆర్ ఓ ను సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ --2026 ప్రక్రియను నిర్వహించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 8జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి రామలక్ష్మమ్మ 70 సంవత్సరాలు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి శేఖర్, వెంకటరెడ్డి, చిన్న అంజయ్య, సల్మాన్ మరియు గ్రామస్తులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ ప్రధాన లక్ష్యం.

**అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకూడదు --**

**అర్హత లేని వారి పేర్లు జాబితాలో ఉండకూడదుఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ --2026) కార్యక్రమం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన, తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు.ఎస్ ఐ ఆర్ --2026 కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్, సవరించిన ఎన్నికల షెడ్యూల్ తదితర అంశాలపై శనివారం రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25, 2026 నుంచి ఆగస్టు 10, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ ) ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. ఆగస్టు 10న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ, ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం అక్టోబర్ 19, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలకు సంబంధించి ఎన్నికల సంఘం బి ఎల్ ఓ లకు ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకు వచ్చినందున, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకూడదన్నారు. అదే సమయంలో అర్హత లేని వ్యక్తుల పేర్లు కూడా ఓటరు జాబితాలో ఉండకూడదు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా, ఎలాంటి తప్పులకు తావు లేకుండా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం" అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ తదితర ప్రక్రియలను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కు నాలుగు అంశాలపై పరిశీలన. ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలను పరిగణన లోకి తీసుకుని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రధానంగా పోలింగ్ కేంద్రాల పేరు మార్పు, స్థల మార్పు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల విలీనం అనే నాలుగు అంశాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండే ప్రత్యామ్నాయ భవనం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల స్థల మార్పుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా, నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన చేస్తున్నామని చెప్పారు. గతంలో 1,400 మంది ఓటర్ల పరిమితి ఉండగా, ప్రస్తుతం అది 1,200కు తగ్గిన నేపథ్యంలో సంబంధిత నిబంధనల ప్రకారం కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తగినంత ఓటర్ల సంఖ్య లేని పోలింగ్ కేంద్రాలను సమీపంలోని ఇతర పోలింగ్ కేంద్రాలతో విలీనం చేసే ప్రతిపాదనలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.గేటెడ్ కమ్యూనిటీల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలనపట్టణ ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లో నివసించే ఓటర్లకు పోలింగ్ రోజున మరింత సౌకర్యం కల్పించేందుకు గేటెడ్ కమ్యూనిటీ లకు సమీపంలో లేదా నిబంధనలకు అనుగుణంగా ఆయా కమ్యూనిటీ లలోనే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు చేశారు. ఒకే ప్రాంతంలో రెండు లేదా మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్న సందర్భాల్లో ఓటర్లకు మరింత చేరువగా, సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు సమయంలో కూడా సంబంధిత వివరాలు, సమగ్రంగా పరిశీలించి, నిర్ధారణ అనంతరం మాత్రమే పేర్లను తొలగించాలని కోరారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎస్ ఐ ఆర్ --2026 ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి ఎల్ ఓ లు , ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి పారదర్శకమైన, విశ్వసనీయమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, ఈఆర్ఓలు సరిత, పార్థసింహా రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డిఆర్ఓ శారద దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు సత్తు వెంకట్ రమణ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బాబు లాల్, బిజెపి నాయకులు ఎన్. మల్లారెడ్డి, ఎస్. విజయ్ కుమార్, బి.ఎస్.పి నాయకులు బి. అనంత రాములు, అదిరాల రవి కుమార్, ఎంఐఎం పార్టీ నాయకులు మహమ్మద్ తాహెర్, సిపిఐ నాయకులు కే. నరసింహారెడ్డి, జే. ఆనంద్ గౌడ్, విజయానందన్, జే. సదానందం, జి. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మేలు జాతి దూడల ప్రదర్శనలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ కె చిన్నవెంకటరెడ్డి.



ఒంగోలు ఆగస్టు 08) కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేలు జాతి దూడల ప్రదర్శన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ కె చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ నేటి లేగ దూడలే రేపటి



కామధేనువులని తెలియజేశారు. లేగ దూడలను సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా పెంపకం చేపట్టాలని తెలియజేశారు. త్రోవగుంట పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి. బసవ శంకర్రావు మాట్లాడుతూ లేగ దూడలలో సరైన యాజమాన్య పద్ధతులను పాటించకపోవడం వలన 30 శాతం దూడలు మరణానికి గురి అవుతున్నాయని తెలియజేశారు. వీటి యొక్క నివారణకై స్థానిక పశువైద్యులు సూచనల మేరకు దూడల పోషణ చేయాలని తద్వారా ఉత్పత్తి ఉత్పాదకత పునరుత్పత్తి పెంపొందించడం జరుగుతుందని అప్పుడు పాడి రైతులు ఆర్థికంగా ఎదుగుదలకు గురవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాదర్తి గ్రామానికి చెందిన 40 లేగ దూడలు ప్రదర్శనకు రావటం జరిగిందని యొక్క జాతి బరువు మరియు పోషణ ఆధారంగా ఎంపిక చేసిన దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. పాల్గొన్న దూడలకు పాలక్యాను, బలవర్ధక మందులు, నట్టల నివారణ మందులు, మినరల్ బ్రిక్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కొత్తపట్నం మరియు ఇతను వైద్య అధికారులు డాక్టర్ కే ప్రశాంతి, సిహెచ్ అమూల్య, ఒంగోలు డిఎల్డిఏ పశు వైద్యాధికారి డాక్టర్ ఆశ, భావన, ఆచార్య ఎన్జీరంగా సర్వీసెస్ ఫౌండేషన్ ఒంగోలు ప్రతినిధులు దీవి శివరాం, చుంచు శేషయ్య, ధూళిపాళ్ల వీరనారాయణ, మండవ శ్రీనివాసరావు, పశువైద్య సిబ్బంది మరియు పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి రాధాకృష్ణ ,కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కలిసి సమావేశం నిర్వహించారు .



ఏలూరు జిల్లా ,కైకలూరు ,ఆగస్టు 8 ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం కలిదిండి .ఏఎంసి (మార్కెట్ యార్డు) నందు రాష్ట్ర గృహనిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి , ఏలూరు శాసనసభ్యులు, ఏలూరు జల్లా టిడిపి అధ్యక్షులు బడేటి రాధాకృష్ణ (చంటి) తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతు సీఎం పర్యటన కలిదిండిలో నూతన ఉత్సాహంతో పండగలా జరపాలని కూటమి నేతలు ఆనందతసోహలతో సభను విజయవంతం చేయాలనీ అన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల సమ్మేళనంతో కలిదిండి గడ్డ దద్దరిల్లాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు కి భారీ ఎత్తున అపూర్వ ఘనః స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

## డీఎస్సీ అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి

**అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం బడ్డుకొండ అప్పలనాయుడు**

**డీఎస్సీ అవకతవకలపై విచారణకు డిమాండ్.. యువత భవిష్యత్తు కోసం పోరాటం**



నెల్లిమర్ల నియోజకవర్గం ఆగస్టు 08ా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఏపీ యువత పోరాటం కార్యక్రమంలో భాగంగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలను నిరసిస్తూ నెల్లిమర్ల నియోజకవర్గంలో మూడో రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన రామతీర్థం జంక్షన్ వద్ద భోగాపురం, డెంకాడ మండలాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర, పారదర్శక విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విచారణ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.యువత, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని



తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం బాధ్య తాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు పెనుమత్స సురేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకుడు నెక్కేల నాయుడు బాబు పాల్గొన్నారు.అలాగే భోగాపురం మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, నెల్లిమర్ల మండల జడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, నగర పంచాయతీ పార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబ, జడ్పీటీసీ ప్రతినిధి పడాల భానుప్రకాష్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, డెంకాడ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి తమ్మి నాయుడు, ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి సుందర హరీష్, వైస్ చైర్మన్లు సముద్ర రామారావు, కారుకొండ కృష్ణ, ఎస్సీ సెల్ కార్యదర్శి రేగానా శ్రీను, అంగన్వాడీ అధ్యక్షురాలు పతివాడ కృష్ణవేణి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వాసు జగదీశ్వరి అధ్యక్షతన చేగొండపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు..

**గిరిజన చట్టాలు హక్కులపై ప్రతి గిరిజనుడికి అవగాహన కలిగివుండాలి..**

**సంస్కృతి సాంప్రదాయాలను ఎప్పటికీ మర్చిపోకూడదు.**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.**



పోలవరం ఆగస్టు 8)ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పోలవరం మండలం చేగొండపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అధ్యక్షతన శనివారం ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి ఆదివాసీ జండాను ఆవిష్కరించారు. ఆదివాసీ ప్రజలకు ఆదివాసీ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఆదివాసీల త్యాగాలు, పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని ప్రకృతి పరిరక్షణలో ఆదివాసీల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరీ మాట్లాడుతూ ప్రపంచంలోని



ఆదివాసీ ప్రజల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు మరియు వారి జీవన విధానాన్ని గౌరవిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు ఐక్యరాజ్యసమితి 1994లో ఆదివాసీల భూములు, అడవులు మరియు సహజ వనరులపై వారి హక్కులను కాపాడడం కోసంఅంతరించిపోతున్న గిరిజన భాషలు, కళలు మరియు జీవన విధానాలను రక్షించడం కోసం ఆదివాసీ దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు.ఆదివాసీ సమాజాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ మరియు వారి సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఆదివాసి హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఆదివాసీల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదివాసిల రక్షణకు ప్రత్యేక చట్టాలు వచ్చినప్పటికీ అనేక ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజలు భూమి కోల్పోవడం, జీవనోపాధి సమస్యలు, విద్య మరియు వైద్య సదుపాయాల కొరత, ఉపాధి అవకాశాల లోపం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. భారతదేశంలో సంతాళ్, గోండ్, భీల్, కోయ, కొండరెడ్డి, సుగాలి,కొందదొర, భగత తదితర అనేక గిరిజన సమాజాలు తమ ప్రత్యేకమైన భాషలు, సంస్కృతులు మరియు సంప్రదాయాలను కొనసాగిస్తున్నాయన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూఆదివాసీ యువత విద్య, క్రీడా రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సోదేం రాజు మాస్టర్ ఎ టి ఎ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ సర్పంచ్ జారం సీతారామలక్ష్మి, మాజీ సర్పంచ్ యం. పరమేశ్వరావు,పెసా కమిటీ సభ్యులు ముచ్చిక చెల్లబ్బాయి , మిడియం రవిదోర, గ్రామ పెద్దలు యం. సింగరాజు, యం. పోసిరావు మాస్టర్, కాటాల వెంకటేశ్వరావు, యం. రామరావు, యం. శివకృష్ణ, మిడియం కన్నపరాజు,. కోటం కృష్ణ, టి. రమేష్, కె. సత్యనారాయణ, బి. బొజ్జి దొర, కొవ్వాసు శ్రీను, యం. నగేశ్వరావు , యం. యోగి, యం. బాలకృష్ణ, యం. విజయలక్ష్మి, యం. ఆదిలక్ష్మి, యం. రాజేష్, యం. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏజెన్సీ బంద్



పోలవరం ఆగస్టు 81 బై 70 చట్టం పరిరక్షణ కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిడ్ కావాలని, జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ బంద్ భాగంగా పోలవరంలో బంద్ జయప్రదం అయింది. తొలుత ఆర్టీసీ బస్టాండ్ నుండి ఏటిగట్టు సెంటర్ వరకు నినాదాలు చేసుకుంటూ ఆదివాసీలు ర్యాలీ చేశారు.అనంతరం రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఆర్ లింగరాజు మాట్లాడారు.1 బై 70 చట్టం ఉమ్మడి రాష్ట్రంలో 56 ఏళ్ల క్రితం వచ్చిందని ఏజెన్సీ భూమి మీద కన్నేసిన గిరిజనేతర భూస్వాములు ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారని ఈ నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఇంప్లిడ్ అయ్యి ఆ చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నదని ఆయన అన్నారు .గిరిజనులకు భూములు లేకుంటే బ్రతికే లేదని ఇప్పటికే పోలవరం పేరుతో లక్షలాదిమంది గిరిజనులు నిర్వాసితులను చేశారని ఈ చట్టం రద్దు అయితే గిరిజనులు ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు మొదట గిరిజనులకే చెందాలని జీవో నెంబర్ 3 ఉన్నదని దాన్ని సుప్రీంకోర్టు కొట్టివేయడం విచారకరం అన్నారు. దానికి ప్రత్యామ్నాయం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు సంవత్సరాలగా చెబుతూ ఊరిస్తున్నారని తక్షణమే జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆదివాసీల ఉద్యమం ఉధృతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైసిపి గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం ద్రోహం చేస్తుంటే మౌనంగా ఉండడం కేవలం అధికారం కోసం తప్ప గిరిజనుల కోసం నోరెత్తి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు బొరగం భూచంద్రావు, కార్యదర్శి మడివి చలపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సముద్రాల సాయి కృష్ణ పెద్ద ఎత్తున ఆదివాసి మహిళలు యువకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం .. రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..

**చేగొండపల్లి లో డోర్ టు డోర్ కార్యక్రమం..**





పోలవరం ఆగస్టు 8)పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో శనివారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 2ఏళ్ల పాలనపై ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.బికూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో అర్హులైన వారికి ఏమన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారుప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని జగదీశ్వరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి శివ కృష్ణ, బోరగం బుజ్జి దొర, యరమళ్ళా రాజు ,మహిళలు , స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం నియోజవర్గంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు గారు పర్యటన



ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలతో భీమవరం నియోజవర్గం ఇంచార్జ్ శ్రీ చినిమిల్లి వెంకటరాయుడు గారి ఆధ్వర్యంలో భీమవరం పట్టణం ప్రకాశం చెక్ నందు జరుగుచున్న పరీక్షలు లేకేజి అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యా దీవెన వసతి దీవెన బకాయిలు తక్షణమే చెల్లించాలని నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ~ూా +వఅ~ ఔూ=



రిలే నిరాహార దీక్ష ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఒ నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు ఈ కార్యక్రమంలో గూడూరు ఉమాబాల గారు,రాష్ట్ర కార్యదర్శి~ూ.ా రాజు గారు,వీరవసరం మండల అధ్యక్షులు చవాకుల సత్యనారాయణ గారు,జడ్పిటిసిలు,ఎంపీటీసీలు,సర్పంచులు యువత మరియు స్టేట్,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అయ్యా..! వీఆర్వోల పనితీరు చూడండి..!

**పైసలు ఇస్తేనే పని చేస్తారా..?**

**35 సెంట్ల భూమికి రూ.3 లక్షలా..?**

**వీఆర్వోలపై రైతుల తీవ్ర ఆరోపణలు**

**తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన**



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 8:ప్రతి పనికీ ఓ రేటు.. డబ్బులు ఇస్తేనే పని.. లేకపోతే నెలల , సంవత్సరాల తరబడి తిప్పుకుంటున్నారు" అంటూ కుందుర్పి మండలంలో కొందరు వీఆర్వోల పనితీరుపై రైతులు, ప్రజలు చేస్తున్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తమ సమస్యలను పరిష్కరించాలంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న పనులకే వీఆర్వోలు 500 నుంచి 1000 రూపాయల దాకా , విద్యుత్ కనెక్షన్స్, క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్స్, చిన్న చిన్న వాటికి సంబంధించిన వాటి డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. సంబంధించిన వివరాలు మేరకుకుందుర్పి మండల పరిధిలో 10 రెవెన్యూ గ్రామాలు, 13 పంచాయతీలు, 36 గ్రామాలు ఉండగా కేవలం ఆరుగురు, ఏడుగురు వీఆర్వోలు విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో కొందరు రెవెన్యూ సిబ్బంది పనితీరుపై వస్తున్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

### 35 సెంట్ల భూమికి రూ.3 లక్షలా..?

ఎనుములదొడ్డి పంచాయతీ పరిధిలోని బోధపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు చేసిన ఆరోపణలు చర్చకు దారితీశాయి. అన్నదమ్ముల మధ్య భూమి పంపకాలకు సంబంధించిన అగ్రిమెంట్ ప్రకారం సమస్యను పరిష్కరించాలని కోరుతూ గత మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నామని బాధితులు తెలిపారు. ఈ క్రమంలో 35 సెంట్ల భూమికి రూ.3 లక్షలు డిమాండ్ చేసినట్లు సంబంధిత వీఆర్వోపై వారు ఆరోపించారు.తమ వద్ద డబ్బులు తీసుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే పనులు ముందుకు సాగడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా..వీఆర్వోల పనితీరుపై మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని బాధితులు చెబుతున్నారు. తమ గోడు అధికారులకు చెప్పినా తగిన స్పందన లేకపోవడంతో ఎవరిని ఆశ్రయించాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తహసీల్దార్ స్పందన ఏది..?

వీఆర్వోలపై వస్తున్న ఆరోపణలపై వివరణ కోరేందుకు కుందుర్పి తహసీల్దార్ డి. ఓబులేష్‌ను చరవాణి ద్వారా పలుమార్లు సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందించలేదని తెలిపారు. పది సార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో ఆయన వివరణను పొందుపరచలేకపోయాం.మండల రెవెన్యూ వ్యవస్థకు బాధ్యత వహించే అధికారి నుంచి స్పందన లేకపోవడంపై బాధితులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాత్రికేయుల ఫోన్లకే స్పందన లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందోనని వారు ప్రశ్నిస్తున్నారు.

### 'ముగ్గురి' చుట్టూనే రెవెన్యూ వ్యవహారాలా..?

ఇదిలా ఉండగా.కుందుర్పి తహసీల్దార్ కార్యాలయంలో కీలక స్థానాల్లో ఉన్న ముగ్గురు రెవెన్యూ సిబ్బంది చుట్టూనే పలు వ్యవహారాలు నడుస్తున్నాయంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వారు ఉన్నతాధికారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, వారి పేర్లు చెప్పి పనులు చక్కబెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## తమరాడ స్రవంతి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ అంటూ చేసిన అక్రమాలపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలని పిలుపు .



ఏలూరు జిల్లా ,ఏలూరు ,ఆగస్టు 8 .వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు లిశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయనిర్మల , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తుమరాడ స్రవంతి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ అంటూ చేసిన అక్రమాల పై సీబీఐ ఎంక్వైరీ చేసి కారకులైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష రేపు ఉదయం 9.30 గం లకు.కావున వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము.తేదీ : 08-08-2026సమయం:ఉదయం 9:30 గం లకు స్థలం : ఏలూరు నగర వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద. వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నగర కార్యాలయం.

## నాడు ఆరంభం అదుర్స్-నేడు విద్యార్థుల బెదుర్స్




ఏలూరు జిల్లా ,నూజివీడు ,ఆగస్టు 8 మసక బారుతున్న ట్రిపుల్ ఐటీల ప్రతిష్ఠ మంత్రి నియోజకవర్గంలో మరింత దిగజారిన ట్రిపుల్ ఐటీంతాజాగా ట్రిపుల్ ఐటీ కవరేజీ పై మీడియాకు ఆంక్షలుంవైస్ ఛాన్సలర్ ఒంటెద్దు పోకడలపై మీడియా ఆగ్రహం నూజివీడు:ఆరంభంలో అందరినీ ఆకట్టుకుంటూ రాష్ట్రంలో ఓ వెలుగు వెలిగిన ట్రిపుల్ ఐటీ లు నేడు నియంత్రణా లోపం, స్వార్థ, కుళ్ళు రాజకీయాలతో ప్రతిష్ఠ మంట కలిసి పోతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రవేశంపై మీడియాకు అధికారులు నిషేదాజ్ఞలు విధించడం మీడియా ప్రతినిధుల ఆగ్రహానికి సైతం దారి తీసింది. క్యాంపస్ లో జరిగిన, జరుగు తున్న తంతులను, పరిణామాలను వరుస కథనాలతో బహిర్గతం చేస్తున్న నూజివీడు మీడియాపై అడ్డగోలు ఆంక్షలు విధించిన అధికారులు.ట్రిపుల్ ఐటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియమకాల్లో పెరుగుతున్న రాజకీయ నాయకుల సిఫార్సులు, ఒత్తిడులు.విద్యార్థుల భోజనాల్లో గ్రుడ్డు,చికెన్ పెట్టకుండానే బిల్లులు చేసుకోవడంపై విస్తృతంగా వార్తలు ప్రసారం చేసిన మీడియా.మీడియా ప్రతినిధులను ట్రిపుల్ ఐటీలోకి అనుమతించ వద్దంటూ ప్రధాన గేటు సెక్యూరిటీ సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య మద్దాలి లక్ష్మీ నారాయణరావు.వైస్ ఛాన్స్ లర్ ఏకపక్ష నిర్ణయాలతో తలలు పట్టుకుంటున్న పరిపాలన విభాగం ఉద్యోగులు.సమాచారశాఖ మంత్రికి సవాలుగా మారిన తాజా ఉత్తర్వుల వ్యవహారం.

## లింగపాలెం జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకన్న వారి యొక్క సిబ్బందితో

**కలిసి అవగాహన సదస్సు లోటోల్ ఫ్రీ నెంబర్లు, రోడ్డు భద్రతపై పోలీసుల సూచనలు చేసినారు**



ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,ఆగస్టు 8)ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు జంగారెడ్డిగూడెం డీఎస్పీ శ్రీ వెంకటేశ్వర్లు యొక్క ఆదేశాల మేరకు, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ధర్మాజీగూడెం ఎస్సై శ్రీ వెంకన్న మరియు వారి సిబ్బంది లింగపాలెం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ల వినియోగంవిద్యార్థులు ఆపద సమయంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వివిధ టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. డయల్ 112 అత్యవసర పోలీస్, ఫైర్ లేదా వైద్య సహాయం కొరకు. 181 మహిళల రక్షణ మరియు సహాయం కొరకు ఉమెన్ హెల్ప్ లైన్ 1098 బాలల సంరక్షణ మరియు సహాయం కొరకు1930 సైబర్ మోసాలు జరిగినప్పుడు ఫిర్యాదు చేయడానికి రహదారి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు ప్రాణ రక్షణ కొరకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విద్యార్థులకు హితవు చెప్పారు. తాము తెలుసుకున్న ఈ అంశాలను తమ ఇంట్లో ఉండే పెద్దలకు, చుట్టుపక్కల వారికి కూడా తెలియజేసి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.""""

## ప్రవాసాంధ్రుల అంతర్జాతీయ సేవలకు కాట్రేనిపాడు వాసి నియామకం

ఏలూరు జిల్లా ,నూజివీడు ,ఆగస్టు 8 నూజివీడు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అంతర్జాతీయ టూర్ కో-ఆర్డినేటర్ గా నియోజకవర్గం లోని ముసునూరు మండలం కాట్రేనిపాడు కు చెందిన రాపర్ల మురళీకృష్ణ నియమితులైన సందర్భంగా మిత్రులు,బంధువులు, గ్రామస్తుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మురళీకృష్ణ ఇకపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే విదేశీ పర్యటనల సమన్వయకర్తగా పని చేస్తారని, ఆయన సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ టూర్ కోఆర్డినేటర్ గా నియమించినట్లు నాగార్జున సాగర్ కెనాల్ వేంపాడు మేజర్ సాగు నీటి పారుదల సంఘ రాపర్ల బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. విదేశీ పర్యటనలు, ప్రవాసాంధ్రుల సమావేశాలు, అంతర్జాతీయ ప్రతినిధులను సమన్వయ పరుస్తూ, ఈవెంట్స్ ను పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. అంతర్జాతీయ సమావేశాలకు ఎజెండాలు, ప్రణాళికల సిద్ధం, వేదికల ఏర్పాటు, లాజిస్టిక్స్, ప్రోటోకాల్ బాధ్యతలు నిర్వహిస్తారు. అంతర్జాతీయ కో-ఆర్డినేటర్ గా నియమితులైన మురళీకృష్ణ ను రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేకంగా అభినందించారని బాలకృష్ణ తెలిపారు.



## డీఎస్సీ పై రిలే నిరాహార దీక్షలు

ఏలూరు జిల్లా ,కామవరపు కోట ,ఆగస్టు 8 ) నియోజకవర్గం:కామవరపుకోటఈ రోజు అక్రమ డి.ఎస్.పి.సి పై రీలే నిరాహార దీక్షలకి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కామవరపుకోట బస్ స్టాండ్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద రీలే నిరాహార దీక్ష చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చింతలపూడి నియోజకవర్గం శ్రీ ఇంచార్జ్ కంభం విజయరాజు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులని గాలికి వదిలేసిన పార్టీ ఈ కూటమి ప్రభుత్వం అని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షులు శ్రీ ర్యాంకుల సత్యనారాయణ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ సాయినా కనకరాజు బొల్లు వెంకట సత్యనారాయణ తమ్మిశెట్టి గిరిజ మేడం డాక్టర్ సుబ్రమణ్యం దేవరపల్లి రామ్మోహన్ రావు గుర్రాల రవి పెద్ది రాజు నానాది సాగర్ వెర్రి శీను రఘుపతి రెడ్డి మేడమ్ కి పద్మాదేవి మేడంకి చిన్న శ్రీను సాయిల స్వాతి ప్రశాంతి వరాలమ్మ కరటూరి భాగస్వామ్య మేరుగు బాబురావు సిరిసిటీ సిద్దిరాజు తాళ్లూరి రమేష్ ఆడమిల్లి అచ్చియ్య జోడాల వెంకట కృష్ణ భీమిరెడ్డి వెంకన్న బాబు యాదాద్రి పీటర్ నిట్ట సురేష్ ప్రశాంత్ ఉప్పలపాటి మోహన్రావు భోగయ్య బొచ్చు సర్వేశ్వరరావు మహేష్ కానూరి రామయ్య అనిల్ ఏసు పాదం కిషోర్ అచ్చిత్ రావు ఈ రిలే నిరాహార దీక్షకు పాల్గొనడం జరిగింది.




## డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం వాస్తవాలతో కౌంటర్ ఇచ్చిన ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి భరత్ కుమార్



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 8) అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేని అసమర్థ వైసీపీ ప్రభుత్వం... ఈరోజు నిరుద్యోగుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని టీం మద్దిపాటి మండిపడింది.ప్రజలు గద్దె దించినా వైసీపీ నేతలకు ఇంకా వాస్తవాలు అర్థం కాలేదని, అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఏం చేశారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని గోపాలపురం నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు కొత్తపల్లి భరత్ కుమార్ సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ నిర్వహించింది. అర్హత సాధించిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించింది. త్వరలోనే మరో డీఎస్సీ నోటిఫికేషన్‌కు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతోంది.ఇన్ని చేస్తూ నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిపై అసత్య ఆరోపణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని భరత్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.డీఎస్సీని పారదర్శకంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు... గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ఎందుకు ఇవ్వలేకపోయారో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి.ఉద్యోగం సాధించిన యువతే ఈ ప్రభుత్వ పనితీరుకు ప్రత్యక్ష సాక్ష్యం.నిజాలు ప్రజల ముందు ఉన్నాయి... ఇక నాటకాలతో ప్రజలను మభ్యపెట్టలేరు!గోపాలపురంలో ఈరోజు నిర్వహిస్తున్న సభ కూడా ప్రజా సమస్యలపై పోరాటం కంటే రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమేనని టీం మద్దిపాటి స్పష్టం చేసింది.

## కళ్యాణదుర్గం కూటమి ఎమ్మెల్యే సురేంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కళ్యాణదుర్గం జనసేన నాయకులు, వీరమహిళలు!!







కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 8కళ్యాణదుర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జన్మదినం సందర్భంగా.ఎమ్మెల్యే సురేంద్రబాబు చేతుల మీదుగా కళ్యాణదుర్గం జనసేన పార్టీ తరపున కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాల్యం రాజేష్ తిరుమల తిరుపతి నుండి స్వయంగా తీసుకువచ్చిన ప్రసాదం లడ్డూను ఎమ్మెల్యే సురేంద్రబాబు కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాల్యం రాజేష్ ,గంగరాజు, వి.హెచ్.రాయుడు, కదిరిదేవరపల్లి వెంకటేష్, రాఘవేంద్ర, మరియు జనసేన వీరమహిళలు, శ్రావణి, మమత, కల్పన, రిషి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తారీఖున కలిదిండి మండలం కలదిండి నందు జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం కలిదిండి మార్కెట్ యార్డ్ గ్రౌండ్ పరీక్షలన



ఏలూరు జిల్లా ,కలిదిండి ,ఆగస్టు 8 ఈనెల 10వ తారీఖున కలిదిండి మండలం, కలిదిండి నందు జరగబోయే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఈరోజు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ, కలిదిండి మార్కెట్ యార్డ్, హెలిపాడ్, మీటింగ్ ప్రాంగణాన్ని పరిశీలించి కార్యక్రమం విజయవంతం చేయడం పై స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి , సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ , కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ , ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) .ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు కో కన్వీనర్ కొడాలి వినోద్, నియోజకవర్గ అబ్జర్వర్ గంట త్రిమూర్తులు , ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ , జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ , ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న , మార్కెట్ యార్డ్ చైర్మన్ కురెళ్ళ ఏడుకొండలు , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి , మరియు క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అగ్రవర్ణ పేదలకు (ఈబీసీ) అన్యాయం

**ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి**



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అగ్రవర్ణ పేదలకు అన్యాయం జరుగుతోందని ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణ పేదలు (ఈబీసీ) కూడా అర్హులేనని, వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అగ్రవర్ణ పేద కుటుంబాలు నివాస గృహాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారికి ఇంద్రమ్మ ఇళ్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్రవర్ణ పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇంద్రమ్మ ఇళ్ల పంపిణీలో ఈబీసీ వర్గానికి తగిన వాటా కల్పించాలని ఈబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది.

# తల్లిపాలు... శిశువు తొలి హక్కు -- ఆరోగ్యకర తెలంగాణకు బలమైన పునాది...

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘన ముగింపు... ఏడాది పొడవునా అవగాహన కొనసాగించాలని ప్రజల ఆకాంక్ష

పుట్టిన శిశువుకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన తొలి అమృతం. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని అందించే అత్యుత్తమ ఆహారం తల్లిపాలే. ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విశేష చైతన్యాన్ని కల్పించింది.

**ప్రభుత్వ ప్రచారంతో పెరిగిన అవగాహన...**

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక కౌన్సెలింగ్ అందించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రమాణ స్వీకార కార్యక్రమాలు, ఇంటింటికీ ప్రచారం ద్వారా తల్లిపాలే శిశువుకు అమృతంతో సమానమని ప్రజలకు వివరించారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లలో జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో తల్లిపాల ఆవశ్యకతపై సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచనలు చేయడం జరిగింది.

**శిశువుకు తొలి గంటలోనే తల్లిపాలు...**

వైద్య నిపుణుల సూచనల ప్రకారం శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరం. తొలి పాలు (కొలస్ట్రం)లో ఉండే యాంటీబాడీలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందిస్తాయి. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని వైద్యులు సూచిస్తున్నారు.

**తల్లిపాల ప్రయోజనాలు ఎన్నో...**

తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడమే కాకుండా విరేచనాలు, న్యుమోనియా, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వంటి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి పెరుగుదలకు తోడ్పడతాయి. తల్లులకు కూడా ప్రసవానంతరం త్వరగా కోలుకోవడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ ప్రమాదం తగ్గడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**వైద్యుల సలహాలు...**

తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షితమైన, పరిశుభ్రమైన, సంపూర్ణ ఆహారమని వైద్యులు పేర్కొంటున్నారు. తల్లులు సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, ఒత్తిడికి దూరంగా ఉండడం ద్వారా తల్లిపాల ఉత్పత్తి మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

**అవగాహన ఏడాది పొడవునా కొనసాగాలి...**

ఈ ఏడాది వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన పొందాయి. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమనే సందేశం విస్తృతంగా చేరింది. అయితే ఈ అవగాహన కార్యక్రమాలు కేవలం వారోత్సవాలకే పరిమితం కాకుండా ఏడాది పొడవునా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ప్రజలు, వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గర్భిణులు, బాలింతలకు తరచూ అవగాహన సదస్సులు, ఆరోగ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని సూచిస్తున్నారు.

**ఆరోగ్యవంతమైన తెలంగాణకు తల్లిపాలే పునాది...**

ఆరోగ్యవంతమైన భావితరాలను తీర్చిదిద్దడంలో తల్లిపాల పాత్ర అమోఘం. ప్రభుత్వ చర్యలు, వైద్యుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల సహకారం, సమాజ భాగస్వామ్యం కలిసివస్తే ప్రతి శిశువుకు తల్లిపాల హక్కు సాకారం అవుతుంది. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ముగిసినా, "తల్లిపాలపై అవగాహన ప్రతి రోజూ కొనసాగాలి" అనే సందేశమే ఈ ఏడాది కార్యక్రమాల ప్రధాన ఫలితంగా నిలిచింది.

**తల్లిపాలు**

కేవలం శిశువు ఆహారం మాత్రమే కాదు... ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్య వరం.సీనియర్

**పాత్రికేయురాలు సయ్యదా ఆలియా ఇస్మత్ సెల్: 8639754985**

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\